بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 9
సంచిక : 04
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

25 జనవరి 2023 క్రీ, శ. 12 రజబ్ 1445 హి,ఖ.
25 సులహ్ 1403 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَالَ هٰذَا رَحۡمَةٌ مِّنۡ رَّبِّىۡ‌ۚ فَاِذَا جَآءَ وَعۡدُ رَبِّىۡ جَعَلَهٗ دَكَّآءَ‌ۚ وَكَانَ وَعۡدُ رَبِّىۡ حَقًّا

అనువాదం: అతడిట్లనెను. "నా ప్రభువు అనుగ్రహమిది. నా ప్రభువు వాగ్దానము వచ్చినప్పుడు దానిని అతడు ముక్కలు ముక్కలు చేసివేయును. నిశ్చయముగా నా ప్రభువు వాగ్దానము సత్యమైనది."

( కహఫ్: 99)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

అల్లాహ్ కొరకు జీవితాన్ని అంకితం చేయడమే అసలైన జీవితమని నేను గ్రహించాను. కావున నాతో అనుబంధాన్ని ప్రకటించుకునే మీరు మీలో ఎంతమంది నాఈ నడవడికను ఇష్టపడుతున్నారో, అల్లాహ్ కొరకు జీవితాన్ని అంకితం చేయడాన్ని ఎంతమంది గౌరవంగా భావిస్తారో మిమ్ములను మీరు కూడ పరిశీలించి చూసుకోండి.

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

నేను స్వయముగా ఈ మార్గంలో అనుభవాన్ని కల్గి యున్నాను. కేవలం అల్లాహ్ తాలా యొక్క దయా నుగ్రహాలతో నేను ఇట్టి అనుభవం మరియు అనుభూతుల నుండి ఆనందంను పొందుతున్నాను. నేను ఆకాక్షించునదేమనగా, అల్లాహ్ తాలా మార్గంలో జీవితాన్ని అంకితం చేయుటకు ఒకవేళ నేను చనిపోయి మరల బ్రతికి వచ్చినా ఆ తరువాత కూడ చనిపోయి మరల బ్రతికి వచ్చినా అలా ప్రతిసారి జరిగినా నాకు లభించే ఈ అనుభూతి, మాధుర్యంతో ఇంకా పెరుగుతూనే ఉంటుంది.

మొత్తానికి నేను ఒక అనుభవజ్ఞుడిని కావున, స్వయముగా ఆ అనుభూతిని పొందాను కావున ఈ అకింతము కోసము అల్లాహ్ తాలా నాకు ఒక ఉత్సాహంను అనుగ్రహించాడు. ఒకవేళ ఈ అంకితంలో ఎలాంటి పుణ్యం మరియు ప్రయోజనం లేదని, కేవలం కష్టాలు, బాధలు మాత్రమే ఉంటాయని నాతో చెప్పినా, అప్పుడు కూడ నేను ఇస్లాంకు సేవచేయకుండా ఉండలేను. అందుకే నేను నా జమాఅత్ ప్రజలకు కూడ ఉపదేశించడాన్ని నా బాధ్యతగా భావిస్తున్నాను. ఈ క్రమంలో నేను ఈ విషయాన్ని కూడ మీకు చేరవేస్తున్నాను. తరువాత వారు ఈ విషయాన్ని వినాలనుకున్నా, వినకూడదనుకున్నా అది వారి ఇష్టము. ఒకవేళ ఎవరైన మోక్షాన్ని కోరుకుంటున్నచో, పావనమైన జీవితాన్ని, శాశ్వతమైన జీవితాన్ని కోరుకుంటున్నచో వారు అల్లాహ్ కొరకు తమ జీవితాలను అంకితం చేయవలెను. ప్రతి ఒక్కరు ఇందుకు ప్రయత్నములను, ఆలోచనలను చేయవలెను. అనగా నా జీవితం, నా మరణం, నా త్యాగాలు, నా నమాజ్‌లు అన్ని అల్లాహ్‌కు చెందును అని ప్రకటించు స్థాయికి, స్థానమునకు చేరుకొనవలెను. మరియు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాము మనస్సు తెల్పినట్లుగా **అస్‌లమ్‌తు లి రబ్బిల్ ఆలమీన్** (బఖ్రాహ్:132) తెల్పవలెను. మానవుడు అల్లాహ్ (స్మరణ)లో లీనం కానంత వరకు, మరియు అల్లాహ్ (స్మరణ)లో లీనమై మరణించనంత వరకు అతడు నూతన జీవితాన్ని పొందలేడు.

అల్లాహ్ కొరకు జీవితాన్ని అంకితం చేయడమే అసలైన జీవితమని నేను గ్రహించాను. కావున నాతో అనుబంధాన్ని ప్రకటించుకునే మీరు మీలో ఎంతమంది నాఈ నడవడికను ఇష్టపడుతున్నారో, అల్లాహ్ కొరకు జీవితాన్ని అంకితం చేయడాన్ని ఎంతమంది గౌరవంగా భావిస్తారో మిమ్ములను మీరు కూడ పరిశీలించి చూసుకోండి.

మానవుడు అల్లాహ్ తాలా కొరకు జీవితాన్ని అంకితం చేయుటకు సిద్ధముగా లేనిచో అలాంటి వారు గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, అలాంటి వారి కొరకు అల్లాహ్ తాలా నరకాన్ని సృష్టించాడు. ఈ సూక్తి ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా, కొంతమంది అజ్ఞానులు, మూరుఖలు, ప్రతి ఒక్కరు నరకానికి తప్పకుండా వెళ్ళవలసి ఉంటుదని ఆలోచిస్తున్నారు. ఇది అబద్ధం. కొందరు నరకపు శిక్షల నుండి తప్పకుండా రక్షించబడుతారు. ఇదేమి ఆశ్చర్యకరమైన విషయం కాదు. అల్లాహ్ తాలా కూడ ఈ విషయాన్ని ఈ విధముగా తెల్పుచున్నాడు. **ఖలీలున్ మ్మిన్ ఇబాదియ ష్షకూర్** (సబా:14) **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 501, ప్రచురణ 2018 ఖదియాన్)**

**ఈ సూక్తి భావమును కేవలం ప్రళయదినము కొరకు ఆపాధించు ఏ మాత్రం సరికాదు. భీకర యుద్ధం జరిగినప్పుడు గాని లేదా తీవ్రమైన భూకంపాలు వచ్చినప్పుడు కూడ ఇలాంటి స్థితియే నెలకొంటుంది.**

సయ్యదినా హజ్రత్ ముస్లే మౌవూద్ రజియల్లాహు అన్‌హు హజ్ అధ్యాయపు 2 మరియు 3 వ సూక్తులను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

**యా అయ్యుహన్నాసు త్తఖూ రబ్బకుమ్ ఇన్న జల్‌జలత స్సఅతి షైఉన్ అజీమ్ ం యౌమ తరౌనహా తజ్‌హల్ కుల్లు ముర్‌జిఅతిన్ అమ్మా అర్‌జఅత్ వతజహు కుల్లు జాతి హమ్‌లిన్ హమ్‌లహా వతర న్నస సుకారా వమా హుమ్ బిసుకారా వలకిన్న అజాబల్లాహి షదీద్.**

ఈ సూక్తిని గూర్చి గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, ఈ సూక్తి భావమును కేవలం ప్రళయదినము కొరకు ఆపాధించు ఏ మాత్రం సరికాదు. భీకర యుద్ధం జరిగినప్పుడు గాని లేదా తీవ్రమైన భూకంపాలు వచ్చినప్పుడు కూడ ఇలాంటి స్థితియే నెలకొంటుంది. కాంగడ జిల్లాలో 1905లో భూకంపం వచ్చింది. దాని ఫలితముగా 30వేల మంది మరణించారు. గాయపడిన వారి సంఖ్యకు ఇంతకు మించి ఉంటుంది. గ్రామాలకు గ్రామాలు నామరూపాలు లేకుండా నాశనమైపోయాయి. పంజాబ్ రాష్ట్రం మొత్తం కంపించిపోయింది. అప్పుడు కూడ ప్రజల పరిస్థితి ఇలాగే మారింది. అదే విధముగా 1935వ సం॥లో కోయిటాలో భూకంపం వచ్చినప్పుడు కూడ గాయపడిన వారు, భూకంప ప్రభావం (9వ పేజిలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### అల్లాహ్ తాలా నిర్దేశించిన హద్దులలో ఉండే వ్యక్తి.

(2493) హజ్రత్ నూఅమాన్ బిన్ బషీర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా నిర్ధేశించిన హద్దులలో ఉండే వ్యక్తి మరియు అల్లాహ్ తాలా నిర్ధేశించిన హద్దులను అతిక్రమించే వ్యక్తి ఉదాహారణ ఒక పడవలో చిట్టిలు వేసి స్థలాన్ని ఎంచుకున్నట్లుగా ఉంటుంది. వారిలో కొందరికి పై భాగం రాగా, మరికొందరికి క్రింది భాగం వస్తుంది. క్రింది భాగంలో ఉన్న వ్యక్తులు నీళ్ళు తీసుకోవడం కోసం పై భాగంలో ఉన్నవారి ముందు నుండి వెళ్ళేవారు. ఆ తరువాత వారు "ఒకవేళ మనం పైన ఉన్న వారికి ఇబ్బంది కలుగకుండా మన అవసరాలను మనం తీర్చుకోవాలంటే క్రింది భాగంలోనే పడవకు ఒక రంధ్రం పెట్టినచో బాగుంటుంది కదా!" అని ఆలోచించారు. ఇప్పుడు పైభాగంలో ఉన్నవారు క్రింది భాగంలో ఉన్నవారికి వచ్చిన ఆలోచనలను ఆచరణరూపం దాల్చుటకు అనుమతించినచో అందరికి అందరు మునిగిపోతారు. ఒకవేళ వారిని అడ్డుకున్నచో వారు కాపాడబడుతారు, మరియు ఇతరులను కూడ కాపాడిన వారు అవుతారు. **(సహి బుఖారి, కితాబుల్ షిరకతు, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్)**

ఈ శీర్షికలో .......
(1) జుమా ప్రసంగం 29 సెప్టెంబర్ ...... 2వ పేజిలో .
(2) ప్రపంచ శాంతి .. హుజూర్ అన్వర్ గారి ఉపదేశాల ఆధారంగా... పుట 9లో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బదర్ యుద్ధం తరువాత జరిగిన సంఘటనలకు సంబంధించిన వివరాలు ప్రస్తావించబడ్డాయి. ఈ వివరాల ద్వారా, మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితచరిత్రతో పాటు హుజూర్ (స) స్వభావంను గురించి తెలుసుకుంటాము కొన్ని చారిత్రక సంఘటనల గురించి మన జ్ఞానాన్ని కూడా పెంచుకుంటాము. ఇస్లాంను గూర్చి ఎవరైనా తప్పుడు విషయాలను ముస్లిమేతరుల ముందు ప్రవేశపెట్టిన కూడ వాటిలో తప్పుడు కథనాలు ఏవో గుర్తించవచ్చును.

ఇస్లాంను స్వీకరించడానికి ముందు, 'ఉమైర్ మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్య ఒకరోజు మక్కాలో హతీమ్ పక్కన కూర్చున్నారు. సఫ్వాన్ ఇంకా ఇస్లాం స్వీకరించలేదు. వారిద్దరూ బదర్ యుద్ధం ఓటమి గురించి మరియు యుద్ధంలో మరణించిన వారి ప్రముఖ నాయకుల గురించి చర్చించుకుంటున్నారు.

ఉమైర్ మస్జిద్ నబవీకి చేరుకున్నప్పుడు, హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు మరికొందరు ముస్లింలతో ఒక సమావేశంలో కూర్చుని బదర్ యుద్ధం గురించి చర్చిస్తున్నారు. ఉమైర్ తన ఒంటెను మస్జిదే-నబవి తలుపుల వద్ద కూర్చోబెడుతున్న సమయంలో హజ్రత్ ఉమర్ రజి చూపు అతనిపై పడింది. అతడు తన చేతిలో ఖడ్గంను తీసుకొని ఒంటె నుండి దిగడం చూశాడు. అతనిని చూసిన హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: "దేవుని శత్రువు, 'ఉమైర్ బిన్ వాహబ్, ఖచ్చితంగా చెడు ఉద్దేశ్యంతో ఇక్కడకు వచ్చాడు."

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా వ్రాశారు:

"అప్పటి వరకు, ఔస్ మరియు ఖజ్రాజ్ తెగలకు చెందిన చాలా మంది ప్రజలు ఇంకా బహుదేవతారాధనలోనే స్థిరంగా ఉన్నారు. బదర్ విజయం ఈ ప్రజలలో చలనానికి దారితీసింది. ఈ అద్భుతమైన మరియు అసాధారణ విజయాన్ని చూసిన తర్వాత, వారిలో చాలా మంది ప్రజలు ఇస్లాం యొక్క సత్యాన్ని విశ్వసించారు. ఆ తర్వాత, మదీనాలో విగ్రహారాధన మూలకం చాలా వేగంగా తగ్గడం ప్రారంభమైంది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యంతో పాటు కుదర్ లోయకు చేరుకోగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒంటెల పాదముద్రలతో పాటు, నీటి గోతులు కూడ కనిపించాయి. కాని ఆ ప్రాంతంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక్క శత్రువు కూడ కనిపించలేదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "అజ్ఞాన కాలంలో మీరు జరుపుకున్న రెండు రోజుల పండుగలవాస్తవికత మరియు ప్రాముఖ్యత ఏమిటి?" ఇలా అడిగారు. అందుకు అక్కడ నివసిస్తున్న ప్రజలు "మేము సాధారణంగా ఏ విధముగానైతే పండుగలను జరుపుకుంటున్నామో అదే విధముగా ఆ రోజులలో పండుగలను జరుపుకునేవారము " అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహివ సల్లం "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీ కోసం ఆ రెండు రోజుల పండుగల కంటే ఉత్తమమైన రోజును పండుగగా నిర్ణయించాడు." అని తెలిపారు.

వాస్తవమేమిటంటే, తరువాతి కాలంలో కొందరు వ్యక్తులు తమ పుస్తకాలలో ఇటువంటి కల్పిత మరియు అసత్య సంఘటనలను చేర్చడమే కాకుండా, ప్రవక్త (స)ను దూషించినందుకు శిక్షించడం కోసం వీటిని ఆధారంగా పేర్కొనడం ప్రారంభించారు. నేటి కాలపు ముల్లాలు కూడ సరిగ్గా ఇదే చేస్తున్నారు. , వారు ఈ అంశాన్ని తీసుకొని ప్రవక్త (స) ని అగౌరవపరిచే వారిని చంపడానికి అనుకూలమైన వాదనగా ఉపయోగిస్తారు. అయితే ఇస్లామిక్ చట్టంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అగౌరవపరిచినందుకు అలాంటి శిక్ష అంటూ ఏమియు లేదు.

వాస్తవానికి ఈ సంఘటన పూర్తిగా తప్పు. తీవ్రవాద మతపెద్దలు ఈ సంఘటనలకు ప్రాముఖ్యత ఇచ్చారు, తద్వారా ఇస్లాం యొక్క అందమైన బోధనల పరువు తీశారు. నేడు, వారు అహ్మదీలకు వ్యతిరేకంగా తమ తీవ్రవాద కార్యకలాపాలను నిర్వహించడానికి ఇలాంటి కథనాలను రూపొందించారు మరియు ముల్లాలు ఇతరులను కూడా ప్రేరేపిస్తున్నారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 29 సెప్టెంబర్ 2023 ( 29 తబూక్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ- اَلرَّحْمٰنِ الرَّحِيمِ- مٰلِكِ يَوْمِ الدِّينِ-

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ- اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ-

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ-

బదర్ యుద్ధం తరువాత జరిగిన సంఘటనలకు సంబంధించిన వివరాలు ప్రస్తావించబడ్డాయి. ఈ వివరాల ద్వారా, మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితచరిత్రతో పాటు హుజూర్ (స) స్వభావంను గురించి తెలుసుకుంటాము కొన్ని చారిత్రక సంఘటనల గురించి మన జ్ఞానాన్ని కూడా పెంచుకుంటాము. ఇస్లాంను గూర్చి ఎవరైనా తప్పుడు విషయాలను ముస్లిమేతరుల ముందు ప్రవేశపెట్టిన కూడ వాటిలో తప్పుడు కథనాలు ఏవో గుర్తించవచ్చును. ఇస్లాం వ్యతిరేకులు ఇస్లాంను అప్రతిష్టపాలు చేయడానికి ఈ సంఘటనలను ఉపయోగించుకుంటారు. మరోవైపు, తీవ్రవాద ముస్లింలు తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి వీటిని ఉపయోగిస్తారు.

ఏది ఏమైనప్పటికీ, ఈ రోజు నేను ప్రస్తావించే మొదటి సంఘటన ఉమైర్ బిన్ వహబ్‌ది. ఇతడు బదర్ యుద్ధంలో ఓడిపోయినా తరువాత , విగ్రహారాధకులు ఓటమిని చవిచూసినప్పుడు దాని ప్రతీకారం తీర్చుకోవడానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు మక్కా నుండి మదీనాకు ప్రయాణించాడు. కాని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అభీష్టము మరో విధముగా పని చేసింది. అతనికి ఇస్లాంను అంగీకరించే అవకాశం కల్పించింది. దీనిని వివరంగా వివరిస్తూ ఇలా పేర్కొన్నారు. బదర్ ఖైదీలలో వహబ్ బిన్ ఉమైర్ కూడా ఉన్నాడు. తరువాత అతడు ఇస్లాం స్వీకరించినాడు. అతనిని రిఫాహ్ బిన్ రఫీ బంధిగా పట్టుకున్నాడు. వహ్బ్ తండ్రి, 'ఉమైర్ బిన్ వాహబ్, ఖురైష్ ముఖ్యులలో ఒకరు. అతడు మక్కాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) అనుచరుకులకు చాలా బాధ కలిగించాడు. కాని బదర్ యుద్ధం తరువాత, అతను ముస్లిం అయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి.

ఇస్లాంను స్వీకరించడానికి ముందు, 'ఉమైర్ మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్య ఒకరోజు మక్కాలో హతీమ్ పక్కన కూర్చున్నారు. సఫ్వాన్ ఇంకా ఇస్లాం స్వీకరించలేదు. వారిద్దరూ బదర్ యుద్ధం ఓటమి గురించి మరియు యుద్ధంలో మరణించిన వారి ప్రముఖ నాయకుల గురించి చర్చించుకుంటున్నారు. సఫ్వాన్ ఇలా అన్నాడు: "దేవునిపై ప్రమాణం!. ఈ పెద్దలను చంపిన తర్వాత జీవితంలో సంతోషం లేదు. అందుకు ఉమైర్ ఇలా సమాధానమిచ్చాడు: "దేవునిపై ప్రమాణం! మీరు చెప్పింది నిజమే." అతను ఇలా అన్నాడు: "నేను ఎవరివద్ద అప్పుతీసుకొని ఉండకపోతే దానిని ఇప్పుడు నేను చెల్లించలేకపోతున్నాను మరియు నా భార్య మరియు

పిల్లల గురించి నా మరణం తర్వాత వారు పేదరికాన్ని ఎదుర్కొంటారు అని నేను చింతించకపోతే, నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి చంపివేసేవాడిని. నా కొడుకు వారిచే బంధించబడ్డాడు కాబట్టి నేను వారి వద్దకు వెళ్ళడానికి కూడా ఒక కారణం ఉంటుంది. ఇది విన్న సఫ్వాన్, ఉమైర్ అప్పును తీరుస్తానని ప్రమాణం చేసి ఇలా అన్నాడు: "నీ అప్పును నాకు వదిలేయండి, నేను దాన్ని తీరుస్తాను. మరియు మీ భార్య మరియు పిల్లలు నా భార్య మరియు పిల్లలతో ఉంటారు. వారు జీవించి ఉన్నంత కాలం వారి సంరక్షణ, పోషణ బాధ్యత నేనే తీసుకుంటాను. నీవు వెళ్లి ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)ను (నవూజ్ బిల్లాహ్)చంపివేయుము. ని చంపండి. ఉమైర్ అతని మాటలు విని వెళ్ళడానికి సిద్ధమై సఫ్వాన్‌తో ఇలా అన్నాడు: "నా మధ్యలో మరియు నీ మధ్యలో జరిగిన ఈ మాటలను మీరు చాలా గోప్యముగా ఉంచండి." అందుకు సఫ్వాన్ అలాగే గోప్యముగా ఉంచుతానని వాగ్దానం చేశాడు. దీంతో ఉమైర్ ఇంటికి వెళ్లి కత్తి తీసి పదును పెట్టి విషంలో ముంచి మక్కా నుంచి బయలుదేరి మదీనా చేరుకున్నాడు.

ఉమైర్ మస్జిద్ నబవీకి చేరుకున్నప్పుడు, హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు మరికొందరు ముస్లింలతో ఒక సమావేశంలో కూర్చుని బదర్ యుద్ధం గురించి చర్చిస్తున్నారు. ఉమైర్ తన ఒంటెను మస్జిదే-నబవి తలుపుల వద్ద కూర్చోబెడుతున్న సమయంలో హజ్రత్ ఉమర్ రజి చూపు అతనిపై పడింది. అతడు తన చేతిలో ఖడ్గంను తీసుకొని ఒంటె నుండి దిగడం చూశాడు. అతనిని చూసిన హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: "దేవుని శత్రువు, 'ఉమైర్ బిన్ వాహబ్, ఖచ్చితంగా చెడు ఉద్దేశ్యంతో ఇక్కడకు వచ్చాడు." ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వెంటనే అక్కడ నుండి లేచి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హుజూర్ (స) శుభప్రదమైన గది వద్దకు చేరుకొని ఇలా విన్నవించుకున్నాడు. "ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త! ఈ దేవుని శత్రువు, 'ఉమైర్ బిన్ వాహబ్, ఒరలేని ఖడ్గంతో ఇక్కడికి వచ్చాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని నా వద్దకు తీసురండి అని ఆదేశమిచ్చారు: హజ్రత్ ఉమర్ రజి నేరుగా ఉమైర్ వద్దకు వెళ్ళి, అతని కంఠంపై ఖడ్గం పెట్టి, అతనిని గట్టిగా పట్టుకుని, తీసుకవెళ్ళారు. అక్కడ హజ్రత్ ఉమర్ రజితో పాటు కొంత మంది అన్సారీ ముస్లింలు కూడ ఉన్నారు. వారితో హజ్రత్ ఉమర్ రజి" ఇలా అన్నారు. "నాతో పాటు మీరు కూడ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి హుజూర్ (స) దగ్గరే కూర్చోండి, ఎందుకంటే ఇతడు నమ్మకస్థుడు కాదు. .'ఆ తరువాత, హజ్రత్ ఉమర్ రజి అతని తీసుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. సల్లల్లాహు అలైహివ సల్లం తన మెడలో ఉన్న ఉమైర్ కత్తి పట్టీని గట్టిగా పట్టుకుని హజ్రత్ ఉమర్ రజి ఈ విధంగా రావడం చూసి అనగా ఉమైర్ మెడలో ఉన్నటు వంటి ఖడ్డాన్ని అతని మెడ క్రిందిభాగంలో అదిమిపట్టి తీసుక రావడాన్ని చూసి హుజూర్ (స) ఇలా అన్నారు. "ఉమర్, అతన్ని వదిలిపెట్టండి. అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) "ఉమైర్, దగ్గరికి రా" అని పిలిచారు. "అందుకు ఉమైర్ దగ్గరికి వచ్చాడు. ఆపై అతడు అజ్ఞానపు రోజుల ఆచారం ప్రకారం అతడు హుజూర్ (స)కు అన్‌అమూ సబాహన్ అని చెప్పాడు. అనగా సలాంలు తెలిపాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఉమైర్! మాకు ఇస్లాం మీ సలాం పద్ధతికంటే గొప్ప సలాం పద్ధతిని తెల్పు విధానంను అది కూడ స్వర్గంలోకి ప్రవేశించు వారికి చేయునట్టి సలాంలను నేర్పించింది. కాని నీవు ఎందుకు వచ్చావో చెప్పుము? అని అడిగారు. దానికి ఉమైర్, "నేను మీ చెరలో ఉన్న ఖైదీ (అంటే అతని కొడుకు) గురించి చర్చించడానికి వచ్చాను. ఈ విషయంలో మీరు దయతో వ్యవహరించవలసిందిగా నేను కోరుతున్నాను." అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు కవచం లేని ఖడ్గాన్ని చూసి, హుజూర్ (స) ఇలా అడిగారు "అలా అయితే ఈ ఖడ్గం అవసరం ఎందుకు వచ్చింది?" అని అడిగారు. దానికి ఉమైర్, "దేవుడు ఈ ఖడ్గాన్ని నాశనం చేయుగాకా!. మీరు మమ్మల్ని ఏరకంగానైన వదిలిపెట్టారా? ఇంతకు ముందు ఈ ఖడ్గం మనకు ఏదైనా మేలు చేసిందా?" అని చెప్పుకొచ్చాడు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నీవు ఎందుకు వచ్చావో నాకు నిజం చెప్పు." హుజూర్ (స)కు అతను చెప్పిన విషయంపై నమ్మకం కలుగలేదు. అప్పుడు ఉమైర్ మరల "నిజాయితీగా చెప్పాలంటే, నేను ఈ ఖైదీని విడిపించుటను గురించి చర్చించడానికి తప్ప మరే ఉద్దేశ్యంతో రాలేదు" అని బదులిచ్చాడు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. "అబద్ధం, ఒకరోజు నీవు మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్యా హతీం వద్ద కూర్చున్నారు. ఆపై బదర్ యుద్ధంలో చంపబడి, గొయ్యిలో పడవేయబడిన ఖురైష్ నాయకుల గురించి మాట్లాడుకున్నారు. ఆ సమయంలో, నీవు సఫ్వాన్‌తో, నీ అప్పులు మరియు నీ భార్య మరియు పిల్లల వంటి బాధ్యతలు లేకుంటే, నేను వెళ్ళి మహమ్మద్(స)ను చంపడానికి వెళ్లి ఉండేవాడిని అని అన్నావు. నన్ను చంపే షరతుపై సఫ్వాన్ నీ అప్పు తీర్చే మరియు నీ భార్యాపిల్లల బాధ్యత తీసుకుంటానని అంగీకరించాడు. ఈ విధముగా జరిగింది అని అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పూర్తి విషయాన్ని తెలిపాడు. ఈ నిజాలను వినగానే ఉమైర్ మీరు అల్లాహ్ యొక్క ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను అని పలికాడు. ఓ అల్లాహ్ ప్రవక్తా (స)! మీ వద్దకు ఆకాశం నుండి వార్తలు వచ్చేవి. మీపై దైవవాణి అవతరించేది. కాని మేము ఆ దైవవాణిని తిరస్కరించేవారము. ఇక పోతే ఈ విషయానికి వచ్చినచో ఆ సమయంలో హతీమ్ వద్ద నేను మరియు సఫ్వాన్ కాకుండా మూడవ వ్యక్తియే లేడు. మరెవ్వరికి కూడ మేము పరస్పరం చర్చించుకున్న విషయాన్ని తెలుపలేదు. అందుకే దేవుని ప్రమాణం! అల్లాహ్ తప్ప మరెవ్వరు కూడ మీకు ఆ విషయాన్ని అందించలేడు అని పలికాడు. కావున మనల్ని ఇస్లాం వైపు నడిపించి, నన్ను ఈ మార్గాన్ని అనుసరించేలా చేసిన, మార్గదర్శకాన్ని చూపిన అల్లాహ్‌కే అన్ని ప్రశంసలు చెందుతాయి. ఆతరువాత ఉమైర్ కలిమాయే షహాదత్‌ను పఠించాడు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో ఇలా అన్నారు. "మీ సోదరుడికి విశ్వాసం మరియు పవిత్ర ఖురాన్ గురించి బోధించండి మరియు అతని ఖైదీని విడిచిపెట్టండి. వెంటనే అనుచరులు ఆయా ఆదేశాలను పాటించారు.

ఆ తరువాత హజ్రత్ ఉమైర్ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నారు: "ఓ రసూలుల్లాహ్! నేను అల్లాహ్ యొక్క కాంతిని ఆర్పివేయడానికి నా సమయాన్ని వెచ్చించాను మరియు అల్లాహ్ ధర్మమును అంగీకరించిన వారిని తీవ్రంగా హింసించాను. కావున మీరు నాకు మక్కాకు వెళ్లేందుకు అనుమతించండి. తద్వారా నేను అక్కడి ప్రజలను అల్లాహ్ వైపు పిలవాలని, వారిని ఇస్లాంలోకి ఆహ్వానించాలని కోరుకుంటున్నాను. బహుశా అల్లాహ్ కోరుకున్నచో వారికి మార్గనిర్దేశం చేస్తాడు. లేకపోతే, నేను మిమ్ములను మరియు మీ సహచరులను ఇస్లాం స్వీకరించినందున హింసించినట్లే, వారు విగ్రహారాధన చేస్తున్నందున నేను వారిని హింసిస్తాను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని మక్కా వెళ్ళడానికి మరియు ప్రచారం చేయడానికి అనుమతించారు కాని, వారికి హాని కలిగించడానికి మాత్రం అనుమతించలేదు. మొత్తానికి అతడు మక్కాకు తిరిగి వచ్చాడు మరియు అతని కుమారుడు వహబ్ బిన్ ఉమైర్ కూడా ఇస్లాంను స్వీకరించాడు.

మరోవైపు ఉమైర్ మక్కా నుండి బయలుదేరిన తర్వాత, సఫ్వాన్ ప్రజలకు ఇలా చెప్పడం ప్రారంభించాడు, "బదర్ యుద్ధం యొక్క విషాదం మరియు బాధలను మీరు మరచిపోయేలా చేసేంత అతి త్వరలో జరగబోయే ఒక పెద్ద సంఘటన గురించి నేను మీకు శుభవార్త తెలియజేస్తున్నాను". అదే విధముగా సఫ్వాన్ ఉమైర్ కార్యాచరణను గురించి మదీనా సమీపం నుండి వచ్చే ప్రతి ప్రయాణికుడిని అడిగేవాడు. . చివరికి, ఒక యాత్రికుడు మక్కాకు చేరుకుని సఫ్వాన్‌కు 'ఉమైర్ ఇస్లాంను అంగీకరించాడని తెలియజేశాడు. అందుకు సఫ్వాన్ ఇంకెప్పుడూ అతనితో మాట్లాడనని, అతనికి ఎలాంటి మేలు చేయనని ప్రమాణం చేశాడు. ఆ తర్వాత, 'ఉమైర్ మక్కా చేరుకున్నప్పుడు (ప్రస్తుతం అతను ముస్లిం అయ్యాడు కావున), అతను నేరుగా సఫ్వాన్ ఇంటికి వెళ్ళకుండా, అతను ఇస్లాంను అంగీకరించినట్లు తన కుటుంబానికి ప్రకటించడానికి మరియు వారిని ఇస్లాంలోకి ఆహ్వానించడానికి నేరుగా తన స్వంత ఇంటికి వెళ్ళాడు. ఈ వార్త సఫ్వాన్‌కు చేరినప్పుడు, అతను ఇలా అన్నాడు, "అతను నా దగ్గరకు కాకుండా తన స్వంత ఇంటికి ఎందుకు వెళ్లాడో నాకు ముందే తెలుసు. అతడు అవిశ్వాసిగా మారి దారి తప్పాడు. నేనెప్పుడూ అతనితో మాట్లాడను, అతని కుటుంబానికి నా వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరదు."

విగ్రహారాధకులు తమ విగ్రహారాధనను ఒక మతంగా భావించేవారు. ఏకేశ్వర ఆరాధనను తప్పుదారిగా భావించేవారు. నేడు కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.

ఆ తరువాత 'ఉమైర్ సఫ్వాన్ బిన్ ఉమయ్యా దగ్గరకు వెళ్లి అతనిని బయటికి పిలిచి అతనితో "మీరు మా నాయకులలో ఒక నాయకులు. మనము రాళ్లను పూజిస్తాము మరియు వాటికి బలి అర్పిస్తామనే విషయంకూడ మీకు బాగా తెలుసు. నిజంగా ఇదొక మతమేనా?. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు మరెవరూ లేరని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను అని అన్నాడు. అయితే, సఫ్వాన్ ఉమైర్ మాటలను పట్టించుకోలేదు, అతని వైపు చూడనుకూడ చూడలేదు. (సీరతుల్ హలబియా, సంపుటి 2, పుట 268-270, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002c)

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఈ సంఘటనను సీరత్ ఖాతమున్-నబియ్యీన్‌లో ఈ విధంగా పేర్కొన్నారు: మక్కాకు చెందిన అవిశ్వాసులు, ఇప్పటివరకు స్పష్టమైన బలం మరియు అహంకారం ఆధారంగా పోరాడుతూ వచ్చారు. , బహిరంగ వేదికలో ముస్లింల చేతిలో ఓటమిని ఎదుర్కొన్న తర్వాత ఇప్పుడు రహస్య కుట్రల వైపు మొగ్గు చూపడం ప్రారంభించారు. అందువల్ల, బదర్ తర్వాత కొద్ది రోజులకే జరిగిన ఈ క్రింది సంఘటన ఈ ముప్పుకు స్పష్టమైన సాక్ష్యం. బదర్

జరిగిన కొన్ని రోజుల తరువాత, ఖురైష్‌లలో ప్రభావంతులైన ఉమైర్ బిన్ వాహబ్ మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్య బిన్ ఖలఫ్ కాబా ప్రాంగణంలో కూర్చుని బదర్ ప్రాణనష్టం గురించి విచారిస్తున్నారు. పైన ప్రస్తావించిన విషయాల గురించి అక్కడ మాట్లాడుకున్నారు. వారు రజి ఆ విషయాలను ఇక్కడ ప్రస్తావించారు. వారు ఇలా మాట్లాడుకోసాగారు. ఇక ఈ జీవితం బ్రతికినా వ్యర్థమే. ఆ తరువాత 'ఉమైర్ ఇలా కూడ అన్నాడు: "నేను నా జీవితాన్ని ప్రమాదంలో పడేయడానికి సిద్ధంగా ఉన్నాను, కానీ నా పిల్లలు మరియు అప్పుల ఆలోచన నన్ను అడ్డుకుంటుంది. నా కొడుకు అక్కడ ఖైదీగా ఉన్నందున నేను అక్కడికి వెళ్లడానికి ఒక సాకు కూడా ఉంది. నేను అక్కడికి వెళితే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను చంపేస్తాను. (నవూజ్ బిల్లాహ్). మొత్తానికి ఆ సంభాషణల తరువాత సఫ్వాన్ అతని అప్పు తీర్చడానికి మరియు పైన ప్రస్తావించినట్లుగా అతని పిల్లల సంరక్షణ బాధ్యతలను అంగీకరించాడు. ఈ విషయంను కూడ ముందే ప్రస్తావించడం జరిగింది. ఆ తరువాత హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా వ్రాశారు: "ఉమైర్ ఖడ్గాన్ని విషంలో ఉడకబెట్టి మక్కా నుండి బయలుదేరాడు. మదీనా చేరుకోగానే, ఇలాంటి విషయాల్లో చాలా తెలివిగల హజ్రత్ ఉమర్ రజి భయపడిపోయారు. అతను వెంటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని 'ఉమైర్ వచ్చాడని, ఈ విషయంలో తాను భయపడుతున్నానని" విన్నవించుకున్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని తమ వద్దకు తీసుకురావాలని సూచించారు. హజ్రత్ ఉమర్ రజి ఉమైర్‌ను తీసుకురావడానికి వెళ్లారు. వెళ్ళుతున్న క్రమంలోనే హజ్రత్ ఉమర్ రజి అనుచరులతో నేను ఉమైర్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి తీసుకవెళ్ళుతున్నాను. కాని అతని విషయంలో అనుమానంగా ఉన్నది. కావున మీరు వెళ్ళి హుజూర్ (స) ప్రక్కన కూర్చోండి మరియు అప్రమత్తంగా ఉండండి అని అన్నారు. ఆ తరువాత, హజ్రత్ ఉమర్ రజి ఉమైర్‌ను తీసుకువచ్చి హుజూర్ (స) సన్నిధికి చేరుకున్నారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'ఉమైర్‌ను తమ పక్కన కూర్చోమని అన్నారు. ఆ తరువాత 'ఉమైర్ ఎందుకు వచ్చావు?' అని అడిగారు. 'ఉమైర్ స్పందిస్తూ, 'నా కొడుకు మీ చేతిలో బందీ అయ్యాడు. నేను అతనిని విడిపించుకోవడానికి వచ్చాను. అని అన్నాడు. అప్పుడు హుజూర్ (స) 'అలాంటప్పుడు మీరు ఈ ఖడ్గాన్ని మీ భుజానికి ఎందుకు వేలాడదీశారు?' మెడలో ఎందుకు వేసుకొని వచ్చావు? అని అడిగారు. అందుకు అతను ప్రతిస్పందిస్తూ, 'మీరు ఈ ఖడ్గాన్ని గురించి అడుగుతున్నారా? బదర్ లో ఈ ఖడ్గాలు మాకు ఏమైనా మేలు చేశాయా?' అతను తెలివిగా సమాధానమివ్వడానికి ప్రయత్నించాడు.అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అలా కాదు. 'మీరు ఎందుకు వచ్చారో నాకు నిజం చెప్పండి' అని అడిగారు. అందుకు అతడు మరల పై సమాధానంనే ఇచ్చాడు. అనగా 'నేను ఇప్పుడే చెప్పాను కదా! 'నేను నా కుమారుడిని విడిపించుకపోవడానికి వచ్చాను అని అన్నాడు. అప్పుడు హుజూర్ (స) "సరే మంచింది ,నీవు కాబా ప్రాంగణంలో సఫ్వాన్‌తో కలిసి కుట్ర పన్నలేదా?" అని అడిగారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి ఒక క్లూ ఇచ్చారు. అందుకు 'ఉమైర్ ముందుగా ఆందోళనకు గురైనాడు. కాని ఆ తరువాత తనను తాను సర్దిచేసుకుంటూ లేదు లేదు 'నేను అలాంటి కుట్ర ఏమీ చేయలేదు' అని చెప్పాడు. అప్పుడు హుజూర్ (స) 'మీరు నన్ను చంపడానికి కుట్ర చేయలేదా? అని అడిగారు. ఆపై ఇలా అన్నారు. కానీ గుర్తుంచుకోండి, నన్ను చేరుకునే సామర్థ్యాన్ని దేవుడు మీకు ఇవ్వడు.' 'ఉమైర్ పూర్తిగా సందిగ్ధంలో పడిపోయాడు. ఆ తరువాత ఇలా అన్నాడు: 'మీరు చెప్పింది నిజమే, మీరు చెప్పినట్లే మేం కుట్ర చేశాం. అయినప్పటికీ, దేవుడు మీతో ఉన్నాడని, మా ఉద్దేశాలను మీకు తెలియజేసినట్లుగా అనిపిస్తుంది. నిజానికి చూసినచో సఫ్వాన్ మరియు నేను ఈ విషయం గురించి చర్చిస్తున్నప్పుడు మా మధ్య మూడవ వ్యక్తి లేడు. బహుశా అల్లాహ్ నన్ను విశ్వసించేలా ఈ ప్రణాళికను చేసి ఉండవచ్చు. నేను మిమ్ములను మనస్ఫూర్తిగా విశ్వసించుతున్నాను అని ప్రకటించాడు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమైర్ ఇస్లాంను స్వీకరించినందుకు చాలా సంతోషించారు. ఆపై తమ అనుచరులతో ఇలా అన్నారు, 'ఇప్పుడు ఇతడు మీ సోదరుడు. అతనికి ఇస్లాం బోధనలను నేర్పించండి. మరియు అతని ఖైదీని విడుదల చేయండి అని ఆదేశించారు. మొత్తానికి 'ఉమైర్ బిన్ వహాబ్ ఇస్లాంను స్వీకరించాడు. అతి త్వరలోనే అతడు తన విశ్వాసం మరియు స్వచ్ఛతలో చాలా ప్రగతిని సాధించారు. చివరికి అతడు సత్యపు వెలుగుతో ఎంతగా ఆకర్షితుడయ్యాడనగా,నాకు మక్కాకు వెళ్లడానికి అనుమతించండి, తద్వారా నేను అక్కడి ప్రజలకు ప్రచారం చేస్తాను అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పదే పదే అనుమతిని కోరారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి మక్కా వెళ్ళడానికి అనుమతిని ఇచ్చారు. ఉమైర్ మక్కాకు చేరుకున్న తర్వాత, అతను తన ఉత్సాహ భరితమైన ప్రచారం వలన చాలా మందిని రహస్యంగా ముసల్మానులుగా మార్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం హత్య వార్త వినడానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్న సఫ్వాన్ నేను మీకు ఒక శుభవార్తను వినిపించడం కోసం సిద్ధం ఉన్నాను అని ఖురైష్‌లకు చెప్పేవాడు. అయితే, అతనికి ఈ విషయం తెలియగానే అతడు మతిస్థిమితం కోల్పోయాడు. (సీరత్ ఖాతమున్-నబియ్యీన్ (స), పేజీలు. 374-376)

బదర్ యుద్ధం తరువాత కొంతమంది ముస్లింలుగా మారారు, కానీ వాస్తవానికి వారు కపటులు. వారిలో అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ కూడా ఉన్నాడు. సూరహ్ అల్-బఖరా యొక్క 9 మరియు 10 సూక్తులను వ్యాఖ్యానిస్తూ, అల్లామా ఇబ్న్ కథిర్ ఇలా వ్రాశాడు: "బదర్ యుద్ధం తరువాత, అల్లాహ్ తన కలిమాకు ఆధిపత్యాన్ని ఇచ్చాడు మరియు ఇస్లాం మరియు ముస్లింల గౌరవాన్ని పెంచాడు. ఆ తరుణంలో ఖజ్‌రజ్ తెగకు చెందిన మరియు మదీనా సంపన్నుడైన మరియు మూర్ఖత్వపు కాలంలో ఔస్ మరియు ఖజ్‌రజ్ అనే రెండు తెగలకు నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులుల్ ఇస్లాం మరియు ముసల్మానుల పట్ల లోలోపల ఈర్ష్యతో కుమిలిపోతుండేవాడు. ఎందుకనగా ఆ రెండు తెగల వారు అనగా ఔస్ మరియు ఖజ్‌రజ్ వారు అతనిని తమ నాయకుడిగా ఎన్నుకోవాలనుకున్నారు. అనగా అబ్దుల్లాహ్ బిన్ ఉబైను తమ నాయకుడిగా ఎన్నుకోవాలనుకున్నారు. మరొక కథనములో అతని తెగల ప్రజలు అతని కోసం ఒక కిరిటాన్ని కూడ తయారు చేయించి అతనిని తమ రాజుగా ప్రకటించుకనే ప్రయత్నంలో ఉన్నారు. ఆ సమయంలో మంచి అక్కడికి చేరుకున్నది. అనగా ఇస్లాం యొక్క సందేశం మదీనాకు చేరుకున్నది. ప్రజలు ఇస్లాంను స్వీకరించడం ప్రారంభించారు. మరియు అతనని మర్చిపోయారు. ఈ కారణంగా, అతను బదర్ యుద్ధం జరిగినప్పుడు, ప్రారంభంలో, వారు ముస్లింలు తక్కువ సంఖ్యలో ఉండేవారు. కాని ఇప్పుడు ఈ మతం నెమ్మది నెమ్మదిగా బలపడుతుంది అని ఆలోచించాడు. ముస్లింలు బదర్ యుద్ధంలో గెలిచినప్పుడు, అతను ఆందోళన చెందుతూ, అతను బాహ్యముగా ఇస్లాంను అంగీకరించినట్లు తెలుస్తోంది. అతని వెనుక, అతని సహచరుల బృందం కూడా ఇస్లాంను అంగీకరించింది. మరి కొందరు ఇస్రాయీలీల సంతితివారు కూడ ఇస్లాంను స్వీకరించారు. (తఫ్సీర్ ఇబ్నా కసీర్, సంపుటి 1, పుట 87, సూక్తి వమినన్నాసి మన్ యఖూలూ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1988)(సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 3, పుట 418. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

దీనిని గూర్చి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా వ్రాశారు: "అప్పటి వరకు, ఔస్ మరియు ఖజ్రాజ్ తెగలకు చెందిన చాలా మంది ప్రజలు ఇంకా బహుదేవతారాధనలోనే స్థిరంగా ఉన్నారు. బదర్ విజయం ఈ ప్రజలలో చలనానికి దారితీసింది. ఈ అద్భుతమైన మరియు అసాధారణ విజయాన్ని చూసిన తర్వాత, వారిలో చాలా మంది ప్రజలు ఇస్లాం యొక్క సత్యాన్ని విశ్వసించారు. ఆ తర్వాత, మదీనాలో విగ్రహారాధన మూలకం చాలా వేగంగా తగ్గడం ప్రారంభమైంది. కాని, ఇస్లాంకు లభించిన ఈ విజయం కొంతమంది హృదయాలలో ఈర్ష మరియు అసూయల అగ్నిని రేకెత్తించింది. బహిరంగంగా వ్యతిరేకించడంను తెలివి తక్కువ చర్యగా భావించినవారు బాహ్యముగా ఇస్లాంను అంగీకరించారు, కానీ లోలోపల నుండి వారు దానిని నిర్మూలించడానికి ప్రయత్నించే క్రమంలో కపటవాదుల పార్టీలో చేరిపోయారు. ఈ చివర పేర్కొనబడిన ప్రజలలో అత్యంత ప్రముఖుడు 'అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్, ఇతను ఖజరాజ్ తెగకు చెందిన ప్రముఖ నాయకుడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు రావడం వల్ల, తాను నాయకత్వాన్ని తన నాయకత్వాన్ని కోల్పోయాననే షాక్‌కు గురయ్యాడు. బదర్ యుద్ధం తరువాత ఈ వ్యక్తి చూడడానికి ముస్లిం అయ్యాడు, కానీ అతని హృదయం మాత్రం ఇస్లాం పట్ల ద్వేషం మరియు శత్రుత్వంతో నిండిపోయింది. అలా అతడు కపటవర్గీయులకు నాయకుడు అయ్యాడు . ఆ తరువాత ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా రహస్యంగా కుట్రల పరంపరను ప్రారంభించాడు. ఈ క్రమంలో ఈ వ్యక్తి ఇస్లాం కోసం చాలా సున్నితమైన పరిస్థితులను సృష్టించే సాధనంగా మారాడనికి ఎలా కారకుడైనాడు అనే విషయం తరువాత జరిగిన సంఘటనల నుండి స్పష్టమవుతుంది. (సీరత్ ఖాతమున్-నబియ్యీన్ (స) , పేజీలు. 376-377) దీనిని గూర్చి ఒక ప్రత్యేక చరిత్రయే ఉన్నది.

ఘజ్వా బను సులైమ్ లేదా కరకరతుల్ కుదర్: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం నుండి తిరిగి వచ్చిన కొన్ని రోజులకే, బను సులైమ్ మరియు బను ఘత్‌ఫాన్ ప్రజలు కరకరతుల్ కుదర్ ప్రాంతంలో సమావేశమై మదీనాపై దాడికి కుట్ర పన్నుతున్నారనే వార్త హుజూర్ (స) కు తెలిసింది. ఖర్కరతుల్ అనేది బంజరు భూమిలో ఉన్న నీటి చెలిమ పేరు. ఈ ప్రాంతం మక్కా నుండి సిరియాకు వెళ్ళే మార్గంలో నజద్ ప్రాంతానికి సమీపంలో మరియు మదీనా నుండి 96 మైళ్ల దూరంలో ఉంది.

మొత్తానికి ఈ వార్త తెలియగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బను సులైమ్ మరియు బనూ ఘతఫాన్ వైపు వెంటనే వెళ్ళి, వారి దుష్ట ప్రణాళికలను పూర్తిగా విఫలం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 300 మంది సైన్యాన్ని తీసుకొని కరకరతుల్ కుద్ర వైపు స్వయముగా బయలుదేరారు.

హుజూర్ (స) ఈ యుద్ధం కోసం బయలుదేరిన తేదిలలో భిన్నాభిప్రాయాలు గలవు. ఇబ్న్ ఇషాక్ ప్రకారం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ నుండి తిరిగి వచ్చిన 7 రోజులకు అనగా రంజాన్ ముగింపులో లేదా షవ్వాల్ ప్రారంభం హిజ్రి 2వ సం॥లో బయలుదేరినారు. ఇబ్న్ సాద్ రాసిన అల్-తబాఖత్‌లో బను సులైమ్ దండయాత్ర జమాది అల్-ఉలా 6వ తేదిన జరిగిందని వ్రాయబడింది.

వక్దీ ప్రకారం, ఈ యుద్ధం హిజ్రి 3 వ సం॥పు మొహర్రం నెల మధ్యలో జరిగింది. అయితే, వక్దీ కథనాలు సాధారణంగా బలహీనంగా ఉంటాయి. మొత్తానికి ఈ యుద్ధానికి నాయకత్వంను స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వహించారు. ఆ సమయంలలో ముస్లింల జెండా తెల్లగా ఉంది . ఆ జెండాను హజ్రత్ అలీ రజి చేత పట్టుకున్నారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 281, ఘజ్వత్ సులైమ్, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్) (అల్-తబాకత్ అల్-కుబ్రా, సంపుటి 2, పుట 27, ఘజ్వత్ రసూలుల్లా బనీ సులైమ్, దారుల్ -కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 1990) (సీరతున్నబవియ్యాలి ఇబ్నే ఇస్‌హాఖ్ సంపుటి 1, పుట 319, ఘజ్వత్ సులైమ్, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 2004) ( కితాబ్ అల్-మఘాజీ లిల్ వఖ్దీ, సంపుటి 1, పుట 182, ఘజ్వత్ ఖరారతుల్ కుదర్, ఆలం అల్-కుతుబ్, బెహ్రూత్ 1984) (ఫర్హాంగ్-ఎ-సిరత్, పుట 242, ముజామ్ అల్-బుల్దాన్, సంపుటి . 4, పుట 501, అల్-ముంజిద్, పుట 33, 'బార్ద్' కింద మరియు 'కర్కర్', పేజీ. 624).

ఈ సందర్భంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తుమ్ రజిను మదీనాలో తమ ప్రతినిధిగా నియమించారు. మరొక కథనములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సిబా బిన్ ఉర్ఫుతా ఘిఫారి రజిను మదీనాలో తమ ప్రతినిధిగా నియమించినట్లు గలదు. మొత్తానికి ఈ రెండు కథనాలకు హజ్రత్ సిబా రజిను పరిపాలనా వ్యవహారాలను ఎదుర్కోవటానికి తమ ప్రతినిధిగా నియమించబడ్డారని, అదే విధముగా గతంలో మాదిరిగానే, హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తుమ్ రజిను నమాజ్‌ను చదువించుటకు తమ ప్రతినిధిగా నియమించారని ఒక వివరణను ఇవ్వడం జరిగింది. (సీరతుల్ హలబియ, సంపుటి 2, పుట 280, ఘజ్వా సులైమ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

ఏది ఏమైనప్పటికి 300 మంది ముస్లిం సైన్యం వస్తోందన్న వార్త హఠాత్తుగా తెలుసుకున్న బను సులైమ్ మరియు బానూ ఘతఫాన్‌లు భయభ్రాంతులకు గురయ్యారు . ఇది వారు ఊహించని హఠత్పరిమాణం. ఫలితముగా వారు అక్కడి నుండి పారిపోయి పర్వత శిఖరాలలో తలదాచుకున్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 26, ఘజ్వా రసూలుల్లాహ్ బనీ సులైమ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యంతో పాటు కుదర్ లోయకు చేరుకోగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒంటెల పాదముద్రలతో పాటు, నీటి గోతులు కూడ కనిపించాయి. కాని ఆ ప్రాంతంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక్క శత్రువు కూడ కనిపించలేదు. (కితాబుల్ ముఘాజి లిల్ వఖ్ది సంపుటి 1, పుట 182, ఘజ్వతుల్ ఖురారతుల్ కుద్ర, ఆలముల్ కుతుబ్, బెహ్రూత్ 1984)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యంలోని కొంత భాగాన్ని లోయ యొక్క ఎత్తైన ప్రాంతం వైపు పంపారు. స్వయముగా హుజూర్ (స) ఎటువంటి ప్రతిఘటన లేకుండా లోయ మధ్యలో ఉన్న ప్రాంతం వైపుకు వెళ్లారు. అక్కడ ఆయా తెగలకు చెందిన కొందరు గొర్రెల కాపరులను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చూశారు. వారిలో యస్సార్ అనే ఒక బానిస కూడా ఉన్నాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని సులైమ్ మరియు ఘత్‌ఫాన్ ప్రజల గురించి అడిగి తెలుసుకోగా, అతను "నాకు వారి గురించి తెలియదు. నేను కేవలం ఒంటెలకు నీటిని త్రాగిస్తాను, కొన్నింటికి ఐదవ రోజు, మరికొన్నింటికి నాలుగో రోజు నీరు త్రాగించే వంతు వస్తుంది. స్థానిక ప్రజలు నీటి బుగ్గలు ఉన్న ఎత్తైన ప్రాంతంలో ఉన్నారు. అయితే మేము ఒంటెల మందతో ఇక్కడే ఉండిపోయాము. మాకు వారితో ఎలాంటి సంబంధం లేదు అని సమాధానం ఇచ్చాడు. మొత్తానికి వారు యుద్ధ ఉద్దేశ్యంతో అక్కడికి వచ్చారు కావున యుద్ధ నిబంధనల మేరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సామాగ్రిగ పరిగణించబడే ఒంటెలును మరియు గొర్రెల కాపరులను బందీలుగా పట్టుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడే 3 రాత్రులు ఉన్నారు. మరియు మరొక కథనం ప్రకారం, హుజూర్ (స) 10 రోజులు అక్కడే బస చేశారు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ ఉన్నన్ని రోజులు కూడ ఎవరికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేసే ధైర్యం లేకుండెను. ఈ విధముగా హుజూర్ (స) ఏ యుద్ధంలోనూ పాల్గొనకుండా, విజయకేతం ఎగరవేస్తూ తిరిగి వచ్చారు. (షరఅల్ జర్కాని అలల్ మవాహిబ్ లిలదున్ని సంపుటి 2, పుట 345, ఘజ్వా బనీ సులైమ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

ఒక కథనంలో మొత్తం 500 ఒంటెలను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదగా సమీకరించారని పేర్కొన్నారు. ఎందుకనగా ఆయా తెగల వారు యుద్ధం చేయాలనే ఉద్దేశ్యంతో వచ్చారు. ఆపై భయంతో వారి వస్తువులను మరియు ఆస్తులను అక్కడే వదిలిపారిపోయారు. కాబట్టి, ఆనాటి ఆచార పద్ధతుల ప్రకారం, వారి సంపదను స్వాధీనం చేసుకోవడం చట్టబద్ధమైన చర్యయే. అది యుద్ధ సంపదగానే పరిగణించబడుతుంది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధ సంపదలో నుండి ఐదవ వంతును వేరు చేసి, మిగిలిన 400 ఒంటెలను ముస్లింలకు పంచారు. ప్రతి సైనికుడికి 2 ఒంటెలు వచ్చాయి. వారి సైన్యంలో 200 మంది సైనికులు ఉన్నారు. గొర్రెల కాపరి అయిన యాసార్, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం భాగంలోకి వచ్చాడు కావున హుజూర్ (స) అతనిని విడిచిపెట్టారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రయాణంలో భాగంగా 15 రోజులు మదీనా బయట ఉన్నారు. (సబీలుల్ హుదా వర్రిషాద్ ఫీ సీరతు ఖైరుల్ ఇబాద్, సంపుటి 4, పుట 172, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

ఈ యుద్ధ వివరములను గూర్చి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి సీరత్ ఖాతమున్-నబియ్యీన్ (స)లో ఈ విధముగా వ్రాశారు: "ప్రస్థానం తర్వాత, మక్కా ఖురైష్‌లు అరేబియాలోని వివిధ తెగలలో పర్యటించారు మరియు వారిలో చాలా మందిని ముస్లింలకు బద్ధ శత్రువులుగా మార్చారు. ఈ తెగలలో, బలం పరంగా మరియు సంఖ్య పరంగా చూసినచో నజద్ అని పిలువబడే అరేబియాలోని మధ్య ప్రాంతంలో నివసిస్తున్న రెండు తెగలు అత్యంత ముఖ్యమైనవి. వాటి పేర్లు సులైమ్ మరియు ఘత్‌ఫాన్. మక్కా ఖురైష్‌లు ప్రత్యేకంగా ఈ రెండు తెగల వారితో ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పర్చుకొని వారిని ముస్లింలకు వ్యతిరేకంగా ప్రేరేపించి, నిలబెట్టారు. ఈ క్రమంలోనే సర్ విలియం ముయిర్ ఇలా వ్రాశాడు: మక్కాకు చెందిన ఖురైష్‌లు నజద్ ప్రాంతంలలో ఉన్న తెగల వారిపై తమ దృష్టిని సారించారు. ఆ ప్రాంతపు తెగల వారితో సన్నిహిత సంబంధాలను ఏర్పర్చుకున్నారు. వారి ఆ అనుబంధం తరువాతనే సులైమ్ మరియు ఘత్ఫాన్ తెగల వారు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం )కు బద్ధ శత్రువులుగా మారిపోయారు. వారి ఉన్న ఆ శత్రుత్వమే వారిని ముసల్మానులకు వ్యతిరేకముగా నడుచుకునేటట్లు చేసింది. ఈ క్రమంలోనే ఖురైష్‌ల రెచ్చగొట్టు కార్యక్రమాలు మరియు అబూసుఫ్యాన్ వ్యవహారశైలిల ఫలితముగా వారు మదీనాపై దాడి చేయాలనే గట్టి సంకల్పాన్ని ఏర్పర్చుకున్నారు. "

ఇతడు ఒక విమర్శకుడు. అయినా కూడ వారందరు ఏకమై మదీనాపై దాడి చేయాలనుకుంటున్నారని అతడు కూడ అంగీకరించాడు. అందువల్ల, వారితో వ్యవహరించిన విధానం మరియు యుద్ధమైదానంలో సమీకరించిన యుద్ధ సంపద కూడ చట్టబద్ధమైనదే అనబడుతుంది.

ఏదిఏమైనప్పటికీ, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి మరల ఇలా వ్రాసారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం బదర్ నుండి మదీనాకు తిరిగి వచ్చి కొద్ది రోజులే అయింది. కాని సులైమ్ మరియు ఘత్‌ఫాన్ తెగలకు

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

చెందిన ఒక పెద్ద సైన్యం మదీనాపై దాడి చేయాలనే ఉద్దేశంతో ఖర్కరతుల్-కుద్‌రలో సమావేశమవుతున్నట్లు హుజూర్ (స)కు సమాచారం అందింది. బదర్ యుద్ధం ముగిసిన వెంటనే ఇంత తక్కువ సమయంలో ఈ సమాచారం అందడం వలన తెలియు విషయమేమనగా, మక్కాకు చెందిన ఖురైష్‌లు ముసల్మానులపై దాడి చేయాలనే ఉద్దేశ్యంతో మక్కా నుండి బయలుదేరినప్పుడు, అదే సమయంలో ఖురైషుల అధిపతులు మీరు రెండవ వైపు నుండి మదీనాపై దాడి చేయండి అని సులైమ్ మరియు ఘుత్ఫాన్ తెగలకు ఒక సందేశాన్ని అందజేసి ఉంటారని తెలుస్తుంది. లేదా అబూ సుఫ్యాన్‌తన బృందంతో తప్పించుకొని పారిపోయినప్పుడు బహుశా ఒక రాయబారిని పంపి ఆయా తెగలవారిని ముస్లింపై దాడి చేయుటకు ముందుకు వెళ్ళమని ప్రేరేపించి ఉండవచ్చు. ఏది ఏమైనా, బదర్ యుద్ధమైదానం నుండి విజయంతో మదీనాకు చేరుకున్న కొన్ని రోజులకే సులైమ్ మరియు ఘత్‌ఫాన్ తెగలు ముస్లింలపై దాడి చేయబోతున్నారనే భయంకరమైన వార్త అందింది. ఈ వార్త అందిన వెంటనే, ముందస్తు చర్యగా, హుజూర్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే సహచరుల దళాన్ని సమీకరించి నజద్ వైపు బయలుదేరారు. చాలా రోజుల కష్టతరమైన ప్రయాణం తరువాత, హుజూర్ (స)అల్-కుద్‌ర అని పిలువబడే ప్రదేశానికి చెందిన కిర్కిరా (అనగా, నిర్జన మైదానం) చేరుకునేలోగా, ముస్లిం సైన్యం వస్తుందని తెలుసుకున్న సులైమ్ మరియు ఘత్‌ఫాన్ ప్రజలు సమీపంలోని పర్వతాలలో తలదాచుకున్నారనే విషయం తెలిసింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వెతకడానికి ఒక ముస్లిం బృందాన్ని పంపారు . ఆపై హుజూర్ (స) స్వయంగా లోయ నడిబొడ్డు ప్రాంతానికి వెళ్లారు. అయినా కూడ ఆయా తెగల జాడ తెలియరాలేదు. కాని సమీప లోయలో మేస్తున్న వారి ఒంటెల పెద్ద మంద మాత్రం దొరికింది. కావున ఆనాటి యుద్ధ చట్టాల ప్రకారం, సహచరులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చారు. ఈ ఒంటెల కాపరి యస్సార్ అనే బానిస, కూడ ఆయా ఒంటెలతో పాటు బందీగా బంధించబడ్డాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహవాసం ఈ వ్యక్తిని ఎంతగానో ప్రభావితం చేసింది, కొద్ది కాలం తర్వాత అతను ముస్లిం అయ్యాడు. కావున ఆచారం ప్రకారం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపకార చర్యగా అతనిని విడుదల చేసినప్పటికీ, అతను తన చివరి శ్వాస వరకు హుజూర్ (స) సేవను విడిచిపెట్టలేదు. (సీరత్ ఖాతమున్-నబియ్యిన్ (స), పేజీలు. 452-453).

షవ్వాల్ 2 హిజ్రిలో జరిగిన ముస్లింల మొదటి ఈద్ ఉల్-ఫితర్ గురించి ఇలా పేర్కొన్నారు. వలస వచ్చిన రెండవ సంవత్సరంలో, రంజాన్ మాసం పూర్తయిన తర్వాత, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి ఈద్ ఉల్-ఫితర్ నమాజ్‌ను చదివించారు. (దాయిరే మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలులల్లా సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 6, పుట 362, ప్రచురణ దారుల్ ముఆరిఫ్, లాహోర్: 2022)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "అజ్ఞాన కాలంలో మీరు జరుపుకున్న రెండు రోజుల పండుగలవాస్తవికత మరియు ప్రాముఖ్యత ఏమిటి?" ఇలా అడిగారు. అందుకు అక్కడ నివసిస్తున్న ప్రజలు "మేము సాధారణంగా ఏ విధముగానైతే పండుగలను జరుపుకుంటున్నామో అదే విధముగా ఆ రోజులలో పండుగలను జరుపుకునేవారము " అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహివ సల్లం "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీ కోసం ఆ రెండు రోజుల పండుగల కంటే ఉత్తమమైన రోజును పండుగగా నిర్ణయించాడు." అని తెలిపారు. అందుకు సహచరులు ఆసక్తిని ప్రదర్శిస్తూ "అల్లాహ్ యొక్క ప్రవక్తా! అవి ఏ రోజులు?" అని అడిగారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఈదుల్-ఫితర్ మరియు ఈదుల్-అజ్‌హా. ఈ రోజుల్లో ఎవరూ ఉపవాసం ఉండకూడదు, తినాలి, తాగాలి, సంతోషించాలి."

ఈ రెండు పండుగలకు, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పండుగ ప్రార్థనల కోసం మదీనా యొక్క తూర్పు భాగంలో ఉన్న ప్రాంతానికి వెళతారు. పండుగా రోజున, హుజూర్ (స)ఒక మార్గమున వెళ్ళేవారు, మరొక మార్గంలో ఇంటికి తిరిగి వచ్చేవారు. ఫలితముగా ఒక ర్యాలిని తలపించే విధముగా ఒక పెద్ద సమూహం ఏర్పడేది. ఇది ముస్లిమేతరుల హృదయాలలో భయప్రభావితాన్ని కల్గించేది. ఒక సందర్భంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ నబవిలో ఫితర్ పండుగ నమాజ్‌ను చదివించారు. ఎందుకనగా ఆ రోజున భారీ వర్షం కురిసింది. ( సిరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఎన్‌సైక్లోపీడియా, సయ్యద్ ఖాసీం మహ్‌మూద్, సంపుటి 1, పుట 411, మక్తబల్ ఫజీల్ లాహోర్ 2014)

ఈద్ అల్-ఫితర్ గురించి, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్రా ఇలా వ్రాశారు: "రంజాన్ ఉపవాసం నిర్ణయించబడిన తరువాత, రంజాన్ ముగింపులో, హుజూర్ (స) అల్లాహ్ ఆదేశానుసారం సదఖతుల్-ఫితర్ వసూలు చేయమని తెలిపారు. సామర్థ్యాన్ని కలిగి ఉన్న ప్రతి ముస్లిం ఈదుల్ ఫితర్‌కు ముందు తన తరపున, తన కుటుంబం మరియు వారిపై ఆధారపడిన వ్యక్తి తరపున ఖర్జూరం, ద్రాక్ష, బార్లీ లేదా గోధుమలు మొదలైనవాటిని ఒక సా' ప్రామాణికంలో చెల్లించాలని సూచించారు. ఈ వసూలు చేయబడిన వాటిని పేదలు, అనాథలు మరియు వితంతువులు మొదలైన వారికి పంపిణీ చేయబడుతుంది, తద్వారా ఇది ఉపవాస ఆరాధన సమయంలో సంభవించే ఏదైనా లోపానికి ప్రాయశ్చిత్తంగా ఉపయోగ పడుతుంది మరియు పేదలకు సహాయం చేసినవారిగా ఉంటారు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ప్రతి రమజాన్ పండుగకు ముందు క్రమం తప్పకుండా సదఖతుల్-ఫితర్ ప్రతి ముస్లిం యువకులు మరియు వృద్ధుల నుండి అధికారికంగా సేకరించబడేది. మరియు అనాథలు, పేదలు మరియు నిరాశ్రయులకు పంపిణీ చేయబడేది.

ఈద్ అల్-ఫితర్ కూడా ఆ సంవత్సరమే ప్రారంభమైంది. మరో మాటలో చెప్పాలంటే, రంజాన్ మాసం పూర్తయిన తర్వాత, ముస్లింలు షవ్వాల్ మొదటి రోజున పండుగను జరుపుకోవాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు.

రంజాన్‌లో మనకు అల్లాహ్ తాలా నమాజ్‌లను చేయు భాగ్యాన్ని కల్గించాడనే ఆనందంలో ఈ పండుగను జరుపుకోవడం జరుగుతుంది. అయితే, ఈ ఆనందాన్ని వ్యక్తీకరించడానికి కూడా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రోజున కూడ నమాజ్‌ను చదవమని తెలిపారు.

అందువల్ల, పండుగ రోజున, ముస్లింలందరూ బహిరంగ ప్రదేశంలో సమావేశమై రెండు రకాత్‌ల నమాజ్‌లను చదవాలని హుజూర్ (స) ఆదేశించారు. ఆ నమాజ్ తర్వాత, ముస్లింలు తమ బాహ్య ఆనందాన్ని కూడా వ్యక్తం చేసుకోవచ్చునని తెలిపారు. ఎందుకంటే మనస్సు ఆనందాన్ని అనుభవించినప్పుడు, అట్టి ఆనందంలో పాలుపంచుకోవడం శరీరానికి కూడా హక్కు ఉంటుంది. వాస్తవానికి, ఇస్లాం సామూహికముగా చేయునట్టి అన్ని రకాల నమాజ్‌ల చివరిలో ఒక పండుగను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే నమాజ్‌లకు పండుగ రోజు జుమా. ఈ పండుగ ప్రతి వారం నమాజ్‌లను సల్పిన తరువాత వస్తుంది. ఇస్లాం ఈ పండుగను అన్ని పండుగల కంటే అత్యంత శ్రేష్ఠమైన పండుగగా పేర్కొన్నది. ఆ తరువాత ఉపవాసంలు పాటించువారి యొక్క పండుగ ఈదుల్-ఫితర్, ఇది రంజాన్ ముగింపులో వస్తుంది. అదేవిధముగా హజ్ యాత్ర చేయువారి పండుగ ఈదుల్-అజ్‌హా. ఈ పండుగను హజ్ యాత్రను పూర్తిచేసిన మరుసటి రోజున జరుపుకుంటారు. ఈ పండుగలన్నీ తమలో ఒక ఆరాధన రూపాన్నే కల్గియున్నాయి. మొత్తానికి ఇస్లాంలోని పండుగలు ఒక అద్భుతమైన వైభవాన్ని కలిగి ఉంటాయి. వాటి ద్వారా ఇస్లాం వాస్తవికతపై గణనీయమైన వెలుగు పడుతుంది. ముస్లింల ప్రతి కదలికను ఇస్లాం అల్లాహ్ స్మరణతో ఎలా బంధించాలని కోరుకుంటుందో ఆలోచించడానికి ఒక అవకాశం లభిస్తుంది.

కావున ఈ పండుగలకు ఉన్న ప్రాముఖ్యత ఏమిటనగా, ఇందులో మనం ఎల్లప్పుడు సంతోషాలను పంచుకోవడమే గాకుండా అల్లాహ్‌ను స్మరించుకోవాలి మరియు ఆ రోజున కూడ నమాజ్‌లు చేయాలి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు మరల ఇలా తెలిపారు. "నేను చరిత్ర నుండి మరలవలసి ఉంటుంది, లేకుంటే ఇస్లాం ముస్లిం యొక్క ప్రతి కదలికను, విశ్రాంతిని, మాటను మరియు పనులలో దేవుని స్మరణను ఎలా అంతర్లీనంగా చేసిందో నేను వివరించేవాడిని. మన దైనందిన జీవితంలో నిల్చోవడం, కూర్చోవడం,

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

నిద్రపోవడం, లేవటం, తినడం, త్రాగడం, ఉతకడం, స్నానం చేయడం, బట్టలు మార్చుకోవడం, షూస్ వేసుకోవడం, ఇంటి నుండి బయటికి వెళ్ళడం, ఇంటిలోకి ప్రవేశించడం, ప్రయాణం చేయడం, ప్రయాణం నుండి తిరిగి రావడం, ఏదైనా వస్తువును అమ్మడం లేదా మరేదైన వస్తువును కొనడం, ఎత్తైన ప్రాంతాలను ఎక్కడం, ఆయా ప్రాంతాల నుండి దిగి రావడం, మసీదులోకి ప్రవేశించడం లేదా మస్జిద్ నుండి బయటికి రావడం, స్నేహితుడిని కలవడం, శత్రువును ఎదుర్కోవడం, నెలవంకను చూడడం, లేదా మీ భార్య వద్దకు వెళ్లండి. క్లుప్తంగా చెప్పాలంటే, ప్రతి పనిని ప్రారంభించే ముందు, ముగించే ముందు, చివరికి తుమ్మినప్పుడు లేదా ఆవలించినప్పుడు కూడా - ఏదో ఒక విధంగా అల్లాహ్‌ను స్మరించుకోవడంతో ముడిపడి ఉంటుంది.

కాబట్టి, ఇది ఇస్లాం యొక్క నిజమైన బోధన - ఈ బోధనలను ఎల్లవేళల ప్రతి నిజమైన ముసల్మానుడు గుర్తుంచుకోవాలి. అదే విధముగా అల్లాహ్‌తాలాకు అన్ని విషయాలలో, అన్ని వేళలలో ప్రాధాన్యతను ఇవ్వాలి.

"ఇలాంటి పరిస్థితులలో, అరబ్‌కు చెందిన అవిశ్వాసులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గురించి, నిజానికి ఈ బోధనలను వారే తీసుకవచ్చారు. కాని అవిశ్వాసులు మాత్రం ఈ బోధనలను హుజూర్ (స) రూపొందించారని భావిస్తుంటారు కావున, వారు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) దైవత్వంలో మునిగిపోయాడు అని వ్యాఖ్యానించడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. వాస్తవానికి ఒక ప్రాపంచికుడికి ఈ వ్యవహారశైలి పిచ్చిగానే కనిపిస్తుంది తప్ప మరొకలా కాదు. కాని ఎవరైతే హుజూర్ (స) వ్యక్తిత్వంను నిజంగా అర్థం చేసుకుంటారో వారు మాత్రం ఇదే అసలైన జీవితం అని విశ్వసించుతారు. " సీరత్ ఖాతమున్-నబియ్యిన్, (స) పేజీలు. 337-338) అల్లాహ్ జ్ఞాపకం ఎల్లప్పుడు మానవుడికి ఉండడమే అసలైన జీవితం.

బదర్ యుద్ధం మరియు ఉహుద్ యుద్ధం మధ్య కాలంలో, అసంభవమైన రెండు సంఘటనలు ప్రస్తావించబడ్డాయి. ఈ సంఘటనలను ఒక్కసారిగా పరిశీలిస్తే, అవి కల్పితమైన కథనాలని స్పష్టంగా తెలుస్తుంది.

మొదటి సంఘటన అస్మా బింత్ మర్వాన్ హత్య. ఆమె చంపబడిందని చెప్పబడింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హజ్రత్ ఉమైర్ బిన్ అద్ది ఖిత్మిరా ఒక అంధ అనుచరుడు. హజ్రత్ ఉమైర్ బిన్ ఆది ఖిత్మీరా బను ఖిత్మా తెగలో ఇస్లాంను స్వీకరించిన మొదటి వ్యక్తి . హిజ్రి రెండవ సంవత్సరంలో. రంజాన్ మాసంలో ఐదు రాత్రులు మిగిలి ఉన్న సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం స్వీకరించిన మర్సద్ బిన్ జైద్ బిన్ హిసాన్ అన్సారీని వివాహం చేసుకున్న యూద మహిళ అస్మా బింత్ మర్వాన్ వద్దకు పంపారు. అస్మా బిన్త్ మర్వాన్‌ను ఇస్లాం మతాన్ని కించపరిచినందున ఆమెను చంపాలని ఆదేశించారని, ఆమె ఇస్లాంకు వ్యతిరేకంగా అసభ్య పదజాలం వాడినందున మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా ప్రజలను రెచ్చగొట్టే మహిళ అని, దూషణలతో కూడిన కవిత్వాన్ని పాడేదని ఈ కారణం చేతనే ఆమెను చంపాలను కున్నారని గలదు. మరొక కథనం ప్రకారం, ఈ స్త్రీ మురికి బట్టలను మస్జిద్‌యే నబవీలోకి విసిరివేసేదని, ఈ కథకు మద్దతు ఇవ్వడానికి, ఈ మార్గాల ద్వారా ఆమె ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు ముస్లింలను నొప్పించేదని కూడా కథనంలో ప్రస్తావించబడింది. ఈ కథనం ప్రకారం, హుజూర్ (స) సూచన మేరకు హజ్రత్ ఉమైర్ రజి రాత్రి వేళ చీకటిలో ఆమె ఇంటిలోకి ప్రవేశించారు. ఆమె పిల్లలు ఆమె చుట్టూ నిద్రిస్తున్నారు మరియు ఆమె తన పిల్లలలో ఒకరికి పాలు త్రాగిపిస్తోంది. ఉమైర రజి ఆమె ఎక్కడ ఉందో తమ చేతిని అటు ఇటు కదలించి చూశాడు, ఆపై ఆమే నుండి ఆమే బిడ్డను దూరం చేశాడు. ఆ తరువాత తన ఖడ్గాన్ని ఆమే చాతిపై గ్రుచ్చి పూర్తి బలంతో నొక్కివేయగా ఆ ఖడ్గము ఆమే చాతిలో నుండి ఆమె వీపు భాగం గుండా బయటికి వచ్చింది. ఆ తరువాత ఉమైర్ బిన్ అద్ది రజి మదీనాకు తిరిగి వచ్చి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనకాల ఫజర్ నమాజ్ చదివారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నమాజ్‌ను ముగించి నిలబడుతున్న తరుణంలో హుజూర్ (స)కు ఉమైర రజి కనిపించారు. మర్వాన్ కూతురిని చంపావా ? అని హుజూర్ (స) ఉమైరను అడిగారు. అందుకు అతను అవును అని సమాధానం ఇచ్చారు. ఆపై నేను ఈ హత్య చేసినందుకు నాపై ఏదైన పాపం మోపబడుతుందా?" అని అడిగాడు. ఇప్పుడు అతను అడుగుచున్నాడు. ఒక వైపు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని పంపించారు అని పేర్కొన్నారు. మరోవైపు ఈ హత్య కారణంగా నాకు ఏదైన పాపం అంటుకుంటుందా? అని అడుగుతున్నాడు. అంతేగాకా అందుకు హుజూర్ (స) సమాధానంను అరబిలో అది కూడ ఒక అసాధారణమైన సామెత రూపంలో ఇచ్చారని పేర్కొన్నారు. అనగా లా యన్‌తతిహు ఫీహ్ అన్‌జాని అర్థం ఈ హత్య కారణంగా "రెండు మేకలు కూడా గొడవ పడవు." అదేమిటంటే, ఆ మహిళ హత్య ఎంత చిన్న విషయమనగా, ఆ హత్యను వ్యతిరేకించు వారు కూడ వ్యతిరేకించరు. మరల ఇలా వ్రాసారు. ఈ సామెత లేదా వాక్యం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నోటి నుండి కాకుండా మరెవరి నోటి నుండి వెలువడలేదు. ఈ ఒక్క కథనమే ఇక్కడ మనకు అందుబాటులో ఉన్నది. మొత్తానికి ఈ ఘటన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమైర్‌కు బసీర్ అని అనగా దృష్టి గలవాడు అని నామకరణం చేశారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇలా అన్నారు. ఆ అంధున్ని చూడండి! అతడు దైవాదేశం పట్ల విధేయతను ప్రదర్శిస్తూ రాత్రిని గడిపాడు. హుజూర్ (స) ఉమర్ రజితో ఇలా అన్నారు. అతనిని అంధుడు అని పిలువకుము. అతడిని బసీర్ అని పిలువండి.

మరొక కథనంలో, అస్మా హత్య ఈ క్రింది విధంగా ప్రస్తావించబడింది. అస్మా బిన్త్ మర్వాన్‌ను చంపాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించినప్పుడు, వారు (స) ప్రజలను ఇలా అడిగారు. "ఈ స్త్రీని వదిలించుకునే వారు ఎవరైనా ఉన్నారా?" దీనిపై ఉమైర్ బిన్ అద్ది ఇలా అన్నాడు, "ఈ పనిని పూర్తి చేసే బాధ్యత నేను తీసుకుంటాను." ఆ తర్వాత, ఆమె ఖర్జూరాలు అమ్ముతున్న సమయంలో అతను ఆమె వద్దకు వెళ్లాడు. తన ముందు ఉన్న ఖర్జూరాలను చూపిస్తూ, "మీ దగ్గర వీటి కంటే మంచి ఖర్జూరాలు ఏమైనా ఉన్నాయా?" అని ఆమెను అడిగాడు. ఆమె సానుకూలంగా సమాధానం ఇచ్చింది. ఆపై ఆమె ఇంట్లోకి వెళ్లి కొన్ని ఖర్జూరాలను తీసుకోవడానికి వంగి ఉంది. ఉమైర్ కుడి, ఎడమ వైపు చూసి ఆమె తలపై కొట్టి చంపేశాడు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు సహాయం చేసిన వ్యక్తిని మీరు చూడాలనుకుంటే, ఉమైర్ బిన్ అద్ది వైపు చూడండి.

మరొక కథనంలో ఇలా గలదు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అస్మా బిన్త్ మర్వాన్‌ను చంపడం చట్టబద్ధమైనదని ఆదేశించినప్పుడు, హజ్రత్ ఉమైర్ రజి అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను బదర్ యుద్ధం నుండి మదీనాకు సురక్షితంగా తిరిగి తీసుకువస్తే, అస్మాను చంపేస్తానని ప్రమాణం చేశాడు. అనగా బదర్ యుద్ధానికి వెళ్ళడానికి ముందే ఆదేశించడం జరిగింది. అందుకే యుద్ధం నుండి తిరిగి వచ్చిన తర్వాత ఆమెను చంపాలని అనుకున్నాడు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో విజయం సాధించి మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, హజ్రత్ ఉమైర రజి తన ప్రమాణాన్ని నెరవేర్చడానికి అస్మా ఇంటికి వెళ్లి ఆమెను చంపాడు. మరొక కథనం ప్రకారం, హజ్రత్ ఉమైర రజి అస్మా బిన్త్ మర్వాన్‌ను చంపిన తర్వాత తాను మరల ఆ ప్రాంతానికి తిరిగి వచ్చిచూడగా, ఆమె కొడుకు తన తల్లిని ఇతరులతో కలిసి పాతిపెట్టుచున్నాడు. ఉమైర్‌ను చూడగానే ఆమెను చంపావా అని అడిగాడు. అతను అవును అని సమాధానమిచ్చాడు మరియు తరువాత ఇలా అన్నాడు: ఫకీదూని జమీఅన్ సుమ్మ లా తున్‌జిరూన్ అనగా అతను కూడా ఇలా అన్నాడు, "మీరందరూ, నాకు వ్యతిరేకంగా కుట్ర చేయండి మరియు నాకు ఎటువంటి అవకాశాన్ని ఇవ్వకండి. నా ప్రాణాలు ఉన్నటు అరచేతిలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! మీరందరూ ఒకచోట చేరి, ఈ స్త్రీ మాట్లాడిన మాటలను మీరు పలికినా కూడ, మీ అందరి మెడలను నేను నా ఖడ్గంతో నరికివేస్తాను. చివరికి నేనైన అమరుడిని అవుతాను లేదా మిమ్ములనైన నరకానికి పంపిస్తాను. ఆరోజు నుండి బనూ ఖిత్మా తెగవారు బహిర్గంగా ఇస్లాంను స్వీకరించడం ప్రారంభించారు. అంతకు ముందు వరకు ఆ తెగకు చెందిన వారిలో ఎవరు ఇస్లాంను స్వీకరించిన కూడ వారు గోప్యముగానే ఉండేవారు.

అస్మాను చంపినది ఆమె భర్త అని అల్లామా సుహైలీ రాశారు. అల్-ఇస్తియాబ్‌లో, హజ్రత్ ఉమైర్ రజి గురించి ప్రస్తావిస్తూ, అతను (అస్మా భర్త) తన సోదరిని కూడ హత్య చేశాడు. ఎందుకనగా ఆమే కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తూ ఉండేది. కాని అల్-ఇస్తియాబ్‌లో ఉమైర్ సోదరి పేరు ప్రస్తావించబడలేదు. (సీరతుల్ హల్బియా (అనువాదం) సంపుటి 3, పుట 482-485, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి, 2009) (సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 6, పుట 21, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

ఇలా మొత్తం కథను ప్రస్తావించడం జరిగింది. ఈ సంఘటన చరిత్రలోని కొన్ని పుస్తకాలలో ప్రస్తావించబడింది, కాని ఆరు ప్రామాణికమైన అహదీస్ పుస్తకాలలో లేదా ఏ ఇతర ప్రామాణికమైన రచనలలో ప్రస్తావించబడలేదు.

వాస్తవమేమిటంటే, తరువాతి కాలంలో కొందరు వ్యక్తులు తమ పుస్తకాలలో ఇటువంటి కల్పిత మరియు అసత్య సంఘటనలను చేర్చడమే కాకుండా, ప్రవక్త (స)ను దూషించినందుకు శిక్షించడం కోసం వీటిని ఆధారంగా పేర్కొవడం ప్రారంభించారు. నేటి కాలపు ముల్లాలు కూడ సరిగ్గా ఇదే చేస్తున్నారు. , వారు ఈ అంశాన్ని తీసుకొని ప్రవక్త (స) ని అగౌరవపరిచే వారిని చంపడానికి అనుకూలమైన వాదనగా ఉపయోగిస్తారు. అయితే ఇస్లామిక్ చట్టంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అగౌరవపరిచినందుకు అలాంటి శిక్ష అంటూ ఏమియు లేదు.

మరియు ఇలాంటి సంఘటనలు వాస్తవం కాదు.

ఉదాహరణకు, మేము ఈ సంఘటనను విమర్శనాత్మకంగా అధ్యయనం చేసినప్పుడు, మొదట, ఈ కథనం దాని ప్రామాణికత కారణంగా బలహీనంగా ఉందని తెలుస్తుంది. అల్లమా అల్బానీ దీనిని కల్పిత కథనం అని పేర్కొన్నారు. అందుకే తన పుస్తకం "సిల్సిలాతుల్ అహదీస్ జయిఫా వల్ మౌజుఆత్‌లో, అల్లమా నసీరుద్దీన్ అల్బానీ ఆ సంఘటనను వివరిస్తూ " వ్యాఖ్యాతలలో ఒకరైన ముహమ్మద్ బిన్ ఉమర్ వాకిదీ అబద్ధాలకోరు మరియు కల్పితుడు " అని వ్రాశాడు మరియు ఇబ్న్ ముయిన్ అతనిని బలహీన కథకుడు అని ప్రకటించాడు. (సిల్సిలాతుల్ అహదీస్ జయిఫా వల్ మౌజుఆత్ సంపుటి 13, పుట 34-35, కథనము సంఖ్య 6013, మక్తబల్ మాఆరిఫ్ (రియాజ్ 2004).

ఈ కథనంలోని సంఘటనలను హేతుబద్ధంగా విశ్లేషించినప్పుడు, అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. ఉదాహరణకు, అంధుడైనప్పటికీ సహచరుడు తనంతట తానుగా ఈ స్త్రీ ఇంటికి ఎలా చేరుకున్నాడు? అతను ఇంతకు ముందు మార్గాన్ని సందర్శించాడని, లేదా తరచుగా అక్కడికి వెళ్లాడని, అందువల్ల అతను తన దారిలో ఉన్న మార్గాన్ని అంచనా వేయగలిగాడని వారు వాదించవచ్చు, అయితే అతను రాత్రి ఒంటరిగా వెళ్లి, నేరుగా తలుపు వద్దకు వచ్చి, లోపలికి వెళ్లి ఆ రాత్రివేళ ఆ మహిళను ఎలా గుర్తించాడు?, అంతేగాకా ఆమె పిల్లలు ఆమె చుట్టూ నిద్రిస్తున్నారని అతను ఎలా తెలుసుకున్నాడు? అతను వారిలో ప్రతి ఒక్కరిని ముట్టుకొని చూసి ఉండవచ్చును అని చెప్పెదరు. కాని అతను అలా ముట్టుకొని చూస్తున్నప్పుడు ఎవరూ కూడ మేల్కొనలేదా?. ఆమె తన బిడ్డకు పాలు ఇస్తోందని అతను ఎలా గుర్తించాడు? అలాంటప్పుడు, తనపై దాడి జరుగుతోందని గ్రహించిన తర్వాత, ఆమె గుడ్డి వ్యక్తి నుండి తనను తాను రక్షించుకోవడానికి ప్రయత్నించలేదా? లేదా పోరాడలేదా?. కథనం ప్రకారం, ఆ అనుచరుడు పాలు త్రాగుతున్న చిన్నారిని దుండగుడు బలవంతంగా వేరు చేశాడు. అతను అంధుడైనప్పటికీ, స్త్రీ మాత్రం చూస్తుంది కదా!. మరి ఆ స్త్రీ కేకలు ఎందుకు వేయలేదు? లేదా ఎందుకు ప్రతిఘటించలేదు?. ఆమె భర్త కూడా అక్కడే నిద్రిస్తున్నాడు, అతనికి కూడ ఏమీ తెలియలేదా? అన్నింటికంటే మించి, ఒక అంధ సహచరుడు ఎవరు ఏమి మాట్లాడకుండానే ఆమే ఆస్మా బిన్త్ మర్వాన్ అని ఎలా గుర్తించాడు?. సాధారణంగా, దృష్టి లోపం ఉన్నవారు ఎదుటి వారి మాటాల ద్వారా వారు ఎవరు అనేది గుర్తుపడుతారు.

మరొక కథనములో ఇలా గలదు. సంఘటనలు కూడ భిన్నమైనవి. మరొక కథనంలో, ఆ మహిళ ఖర్జూరాలను తీసుకోవడానికి లోపలికి వెళ్ళినప్పుడు, సహచరుడు చుట్టూ చూశాడు కాని ఎవరూ కనిపించలేదు. ఇది ఆలోచించవలసిన విషయం, ఎందుకంటే సహచరుడు అంధుడు. అతను అటు ఇటు ఎలా చూడగలడు? మరియు నేను అట ఇటు చూశాను కాని ఎవరు కనిపించలేదు? అని ఎలా చెప్పగలడు?. పైగా అక్కడ ముందు నుండే పడి ఉన్న ఖర్జూరాలు బాగా లేవని ఎలా చెప్పాడు?. అతను వాటిని తన చేతులతో తాకి చూసి ఉండవచ్చునని ఎవరైన వాదించినచో దానిని అంగీకరించవచ్చును. కానీ అతను చుట్టూ చూస్తున్న విషయంపై ఇప్పటికీ సందేహాన్ని కలిగిస్తుంది.

మరొక కథనంలో, ఆ సహచరుడు స్త్రీని చంపిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి ఈ విషయం గురించి హుజూర్‌కు తెలియజేసి, ఆ తరువాత అతను మరల అదే ప్రదేశానికి తిరిగి వచ్చినప్పుడు ఆ స్త్రీ కుమారులు ఆమెను పాతిపెట్టినట్లు నమోదు చేయబడింది. ఇది కూడా పరిగణించవలసిన విషయం. అతను ఆమెను చంపిన కొద్ది వ్యవధిలో ఆమె కుమారులు ఆమెను పాతిపెట్టడానికి వచ్చారు ఇదెలా సాధ్యమవుతుంది. మన పరిశోధన బృందం అన్ని విషయాలపై దృష్టి పెట్టింది. మన దృక్కోణం నుంచి కూడ కొన్ని పరిశోధనలు జరిగాయి, వాటిని నేను ప్రస్తావిస్తాను: ఈ సంఘటన కల్పితమని మరియు అసత్యమని నిరూపించే ఇతర వ్యత్యాసాలు ఉన్నాయి. చాలా కథనాలు ఆ స్త్రీ పేరును అస్మా బిన్త్ మర్వాన్ అని పేర్కొన్నాయి, అయితే అల్-ఇస్తియాబ్ రచయిత మాత్రం ఆమె పేరు అస్మా కాదు, ఆమె ఉమైర్ సోదరి బిన్త్ అద్ది అని పేర్కొన్నాడు. (ఇస్తియాబ్ ఫీ మాఅరుఫతు స్సహాబ్, సంపుటి 3, జికర్ ఉమైర్ బిన్ అద్దిల్ ఖత్మి, పుట 291, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

రెండవ విషయం ఏమిటనగా,చాలా సందర్భాలలో, దుండగుడి పేరు ఉమైర్ బిన్ అదిగా నమోదు చేయబడింది, కాని ఇతర సందర్భాలలో అమర్ బిన్ అద్దిగా నమోదు చేయబడినట్లు కథనాలు కూడా ఉన్నాయి. (జామిఅ సీరత్‌ల్ ఇబ్నే హజమ్, పుట 19, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ఇబ్న్ దురైద్ ప్రకారం దుండగుడి పేరు ఖిష్మీర్ అని పేర్కొన్నడం జరిగింది. (షార్ అల్-జుర్కానీ 'అలా అల్-మవాహిబ్ అల్-దునియాహ్, సంపుటి 2 , పుట 342, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

మరికొన్ని ఇతర కథనాల ప్రకారం, వీటిలో ఏదీ దుండగుడు పేరు కాదు, ఆమె ఖర్జూరాలు అమ్ముతున్నప్పుడు ఆ మహిళ సొంత తెగలోని ఎవరో ఒకరు ఆమెను చంపారు. (షార్ అల్-జుర్కానీ 'అలా అల్-మవాహిబ్ అల్-దునియాహ్, సంపుటి 2 , పుట 344, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

ఇబ్న్ సాద్ ప్రకారం, హత్య అర్ధరాత్రి జరిగింది, అయితే జుర్కానీ కథనంలో, ఇది పగటిపూట లేదా సాయంత్రం జరిగినట్లు నమోదు చేయబడింది, ఎందుకంటే కథనం ప్రకారం, హతురాలు ఆ సమయంలో ఖర్జూరాలను విక్రయించింది. .

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పుట 21, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (సేకరణ, షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా, భాగం 2, పుట 344, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

నేరం ఎలా జరిగిందనే విషయంలో కూడా బిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆమె గొంతు కోసినారా?, కడుపులో చాకుతో పొడిచినారా?, రాత్రి నిద్రిస్తుండగా హత్య చేశారా ?లేదా ఆమె వద్ద ఖర్జూరం కొనుగోలు చేశారనే నెపంతో ఆమె ఇంటికి వెంబడించి ఆపై గొంతుకోసి చంపారా? స్పష్టముగా లేదు.

తదుపరి విషయానికి వచ్చినచో సీరత్ ఇబ్న్ హిషామ్ ప్రకారం, అబూ అఫాక్ చంపబడినప్పుడు ఆమె కపటత్వంను అవలంభించిది.ఒకవేళ ఆమె గతంలో ముస్లిం అని మరియు అబూ అఫాక్ హత్య గురించి విన్న తర్వాత కపటంగా మారిందని ఇది సూచిస్తుంది. ఆమె ఇంతకు ముందు ముస్లిం అయితే, హుజూర్ (స) గురించి దైవదూషణ కవిత్వం వ్రాసి మసీదును ఎలా అగౌరవపరిచింది?

వాఖ్ది కథనం ప్రకారం, ఉమైర్ ఇలా అన్నాడు, "ఓ అల్లాహ్, నీ కోసమే నేను ప్రతిజ్ఞ చేసాను. ఒకవేళ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మదీనాకు క్షేమముగా తిరిగి వస్తే, నేను ఆమెను ఖచ్చితంగా చంపుతాను. అన్నట్లు గలదు. కాని దాయిరాయే మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రచయిత ప్రకారం, అతను అంధుడు, దాని కారణంగా అతను బదర్ యుద్ధంలో పాల్గొనలేకపోయాడు. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ, అదే రచయిత వాఖ్ది యొక్క వివాదాస్పద ప్రకటనను ప్రస్తావించారు. అతను అంధుడిగా ఉన్నప్పటికీ అతను జిహాద్‌లో పాల్గొనేవాడు. (దాయిరే మారిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 428-429 దారుల్-మఆరిఫ్, 2022) (కితాబుల్ మఘాజి లిల్ వఖ్ది, సంపుటి 1, పుట 161, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2013)

వారే తప్పుడు కథనాలను కలిపారు. ఈ సంఘటన కల్పితం మరియు అసత్యం కాకపోతే, తారీఖుత్తబరీ, తారీఖ్ ఇబ్న్ కసీర్ మరియు ఇతర చరిత్ర పుస్తకాలలో ఈ ఘటనను ఎందుకు ప్రస్తావించలేదు?.కేవలం కొన్ని పుస్తకాలే ఉదా॥ తబ్ఖాతుల్ కుబ్రా ఇబ్నే సఅద్ వంటి వాటిలో నామ మాత్రముగా మాత్రమే ప్రస్తావించడం జరిగింది. ఈ సంఘటనను క్లుప్తంగా ప్రస్తావించిన వారు కొందరు ఉన్నారు, అయితే, వాఖ్ది దీనిని కొంత వివరంగా ప్రస్తావించారు.

ఈ సంఘటన హదీసు పుస్తకాలలో ప్రస్తావించబడలేదు. అయితే హదీసు పుస్తకాల రచయితలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు సూచించు అన్ని కథనాలను చేర్చారు. అలాంటప్పుడు ఈ సంఘటనను ఎందుకు చేర్చబడలేదు? అప్పుడు, ఈ కథనం ప్రకారం, ఆ స్త్రీని చంపడానికి స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సహచరుడిని పంపినట్లయితే, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఆమెను చంపినందుకు శిక్షించబడుతుందా అని ఆ సహచరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎందుకు అడిగాడు?.

ఒకవేళ ఈ సంఘటన జరిగి ఉంటే, అస్మా బిన్త్ మర్వాన్‌ను చంపడం ద్వారా ముస్లింలు తమ ఒప్పందాన్ని ఉల్లంఘించారని మరియు మదీనా శాంతికి భంగం కలిగించాలని యూదులు ఖచ్చితంగా గొడవపడేవారు. అయితే, రచయితలు అర్రౌజుల్ అనఫ్ మరియు తారిఖు తిబ్రి వంటి చరిత్రకారులు ముస్లింలు మరియు యూదుల మధ్య జరిగిన మొదటి సంఘర్షణ బను ఖైనుకా అని పేర్కొన్నారు. (అర్రౌజుల్ అనఫ్ సంపుటి 3, పుట 225, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 48, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

యూదుల నుండి ఎలాంటి స్పందన లేదు. అందుకని, ఈ సంఘటనలు చాలా సందేహాస్పదమని ఈ అంశాలు రుజువు చేస్తున్నాయి, వాస్తవానికి ఈ సంఘటన పూర్తిగా తప్పు. తీవ్రవాద మతపెద్దలు ఈ సంఘటనలకు ప్రాముఖ్యత ఇచ్చారు, తద్వారా ఇస్లాం యొక్క అందమైన బోధనల పరువు తీశారు. నేడు, వారు అహ్మదీలకు వ్యతిరేకంగా తమ తీవ్రవాద కార్యకలాపాలను నిర్వహించడానికి ఇలాంటి కథనాలను రూపొందించారు మరియు ముల్లాలు ఇతరులను కూడా ప్రేరేపిస్తున్నారు.

రెండో సంఘటన కూడా ఇలాంటిదే. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావిస్తాను. అది కూడా అబద్ధమని స్పష్టంగా రుజువైంది.

సమాప్తం

(1వపేజి తరువాత) నుండి బయటపడిన వారు కూడ పిచ్చివారి వలే ఏడ్చేవారు, స్టేషన్‌లలో తమ బంధువులను, ఆప్తులను వేదకడం కోసం అటు ఇటు పరుగెత్తేవారు. వారికి వారి బంధువులలో ఎవరు కనిపించనప్పుడు గుక్కపెట్టి ఏడ్చేవారు. శోకంలో మునిగేవారు. ఒక ప్రతికా సంపాదకుడు ఇలా వ్రాసాడు. నేను ఒక మహిళను చూశాను. ఆమే స్టేషన్‌లో ఒక త్రాగుబోతు మత్తులో తుళ్ళు తున్నట్లుగా స్టేషన్‌లో అటుఇటు తిరుగుతూ కనిపించింది. ఆమే కొన్ని సార్లు కుడివైపు పడిపోయేది. మరికొన్ని సార్లు ఎడమవైపు పడిపోయేది. ఏడుస్తూనే అందరు చనిపోయారు, ఎవరు కూడ ప్రాణాలతో లేరు అని అంటుంది. బాధిత ప్రజలను వారి బాధలను గూర్చి అడుగగా వారు తమ బాధలను చెప్పుకోవడానికి బదులు ఎక్కి ఎక్కిపడి ఏడ్చేవారని మరి కొందరు తెలిపారు. కొందరు ఈ దుర్ఘటన వలన పిచ్చివారై పోయారు. ఆ రోజులలో పత్రికలలో ఈ విధముగా కూడ ప్రచురించారు. కోయిటా నుండి ముల్తాన్‌కు ట్రైన్ వస్తుండగా మార్గమధ్యలోనే ఇద్దరు మహిళలు తట్టుకోలేని బాధతో పిచ్చివారైనారు. కావున వారు ప్రయాణిస్తున్న ట్రైన్‌లో నుండి దూకినారు. ఏదిఏమైనప్పటికి ఇదొక భయంకరమైన దృశ్యం. ఈ ఘోరాలను చూసినవారే కాదు, చదివిన వారు కూడ పిచ్చివారైపోయారు. వారి హృదయాలు బాధతో, దు:ఖంతో నిండిపోయాయి.

జనవరి 15, 1964లో బిహార్‌లో ప్రళయమును తలపించునట్టి ఒక భూకంపం వచ్చినప్పుడు మాజి భారతదేశ వైస్రాయి లార్డ్ రెడింగ్ లండన్‌లో ఒక ఉపన్యాంలో కన్నీరు కార్చుకుంటూ ఇలా అన్నారు. " ఈ భూకంపం ఎంత భయంకరమైనదనగా, భారతదేశ చరిత్రలోనే అట్టి భూకంపం కనిపించదు."

(సివిల్ పత్రిక 10 ఫిబ్రవరి 1934)

అంటే ఆ సమయంలో కూడ ప్రజల స్థితిగతులు ఇలాగే ఉండేవి.

లక్నోకు చెందిన హఖీఖత్ అనే పత్రికా ఈ విధముగా ప్రచురించింది. మానవులే కాకుండా జంతువులు కూడ ఈ దేవుని విపత్తుకు స్పృహను కోల్పోయాయి. రాబంధువులు కూడ మైకంలో మనవుల వద్దకే పరుగెడుతుండేవి.

(హఖీఖత్, 18 జనవరి, 1934)

అమృత్ బాజార్ పత్రికాకు చెందిన సంపాదకుడు ఇలా వ్రాసాడు. " చాలా మందిని కిటికీల నుండి దూకడాన్ని నేను చూశాను. కాని వారు క్రిందికి చేరుకునేలోగా వారిపై గోడలు కూలిపడిపోయేవి. చూపరులకు మానవ తలలు, చేతులు, భుజాల వర్షం పడుతున్నట్లుగా అనిపించేది. "

(ప్రతాప్ లాహోర్, 26 జనవరి 1934)

ముఘేర్‌లో జరిగిన విధ్వంసం గూర్చి ఒక వ్యక్తి తాను కళ్ళతో చూసిన దృశ్యానిన ఇలా తెల్పుతూ వ్రాసాడు. ఆ సమయంలో " భూమిలో కుడివైపునకు, ఎడమవైపునకు కంపించింది. ఆ తరువాత ఏవరో భూమిని రాట్నంపై పెట్టి చుట్టూ త్రిప్పినట్లు అనిపించింది. దాంతో నేను స్పృహను కోల్పోయినట్లైయింది. అర్థగంట తరువాత స్పృహలోకి వచ్చాను. అప్పుడు నాకు ఒక విచిత్రమైన దృశ్యం కనిపించింది. కనుచూపు మేరకు శిథిలాలే కనిపించాయి. నేను ఉన్నది ముఘేర్‌లో కాదన్నట్లుగా అనిపించింది. నగరం ఎంతగా వినాశనమైందనగా నేను నా ఇంటిని కూడ గుర్తుపట్టలేక పోయాను. "

(ఇన్కాల్కాబ్ 1 ఫిబ్రవరి 1934)

మిలాప్ పత్రికా సంపాదకుడు ఇలా వ్రాసాడు.

" తండ్రి తన పిల్లల కోసం పిచ్చివాడైనాడు. పిల్లలు తమ తల్లిదండ్రుల కోసం వేదుకుతున్నారు. కూలిపోయిన ఇండ్లలో పిల్లలు ఒక్కొక్క ఇటుకను తొలిగిస్తూ వారి తల్లిదండ్రులు కనిపిస్తారని, వారిని ప్రేమతో పిలువ వచ్చునని క్రిందికి చూస్తున్నారు. కాని ఈ భూకంపం ఎవరిని కూడ ప్రాణాలతో విడిచిపెట్టలేదు. కూలిపోయిన ఇళ్ళను త్రవ్వి శవాలను బయటికి తీస్తున్నప్పుడు ప్రజలు ఎడుపులు, పెడబొబ్బలు పెడుతున్నారు. చివరికి రాళ్ళు కూడ ఏడుస్తున్నట్లుగా అనిపించాయి. " (మిలాప్ 25 జనవరి 1934)

యుద్ధాలలో కూడ పరిస్థితులు ఇలాగే ఉంటాయి. ఒక హదీస్‌లో ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఒక యుద్ధంలో ఒక మహిళను చూశారు. ఆ మహిళ పిచ్చిదానివలే పరుగులు తీస్తు కనిపించింది. ఆమే పిల్లవాడు ఎక్కడో తప్పిపోయాడు. ఆమే కనిపించిన పిల్లవాడిని ఎత్తుకునేది, ఆ తరువాత క్రిందికి దించేది. ఆ తరువాత పిచ్చిదాని వలే తన పిల్లవాడిని వెదుకుటకు వెళ్ళేది. చివరికి ఆమేకు తన పిల్లవాడు కనిపించాడు. ఆమే హఠాత్తుగా పిల్లవాడిని చంకన ఎత్తుకొని ప్రేమతో ముద్దాడసాగింది. ఆ తరువాత ప్రశాంతంగా కూర్చొని ఆ పిల్లవాడికి పాలు త్రాగించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దృశ్యాన్ని ఇలా అన్నారు. మీరు ఆ మహిళయొక్క ఆందోళనను చూసినారు. ఆ మహిళ కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా అల్లాహ్ తాలాకు తన పాపాత్ముడైన మానవుని మార్పును కోరుకుంటాడు.

## ప్రపంచ శాంతి - ఇస్లాం

### సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బిన్‌స్రిహిల్ అజీజ్ ఉపన్యాసము రూపంలో

❖ ❖ ❖

గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రేక్షకులారా! నేటి ఈ ఆధునిక కాలములో సమాజ్, ధార్మిక, సైన్స్, టెక్నాలజీ, ప్రయాణము, నివాసము మొ॥ ప్రతి రంగములో మానవునికి అందుబాటులో నున్న వసతులు ఇంతకు ముందెన్నడు లేకెండెను. ఈ యంత్ర యుగములో మానవుడు కూడ యంత్రములోని ఒక భాగమైపోయినాడు. ఇన్ని వసతులున్నను మానవుడు శాంతి, సంధి, సుఖమును పొందలేక పోయెను. మానవత్వ నినాదమును అందరు నినందించినా ఈ కోరిక వెనుక స్వలాభము, స్వార్థపు నీడ సదా అధికంగానే ప్రభావితమైయుండును. (ఉర్దు మహా కవి) ఘాలిబ్ ఎంత సత్యము పలికెను.

అనగా ప్రతి కార్యము సులభమగుట కష్టమైనట్లే మానవుడు దానవుడగుట కూడ కష్టమే.

ఇటువంటి కలత, వ్యాకులత కాలములో ఇతర జాతుల విషయమెందుకు, స్వయాన ముస్లిం దేశములు పరస్పరం రక్తపాతమునకు పాల్పడుచున్నాయి. అహ్మదియ్య సంస్థ 5వ ఖలీఫా మన ప్రియతమ నాయకుడు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గత పది సం॥ల నుండి శాంతి స్థాపనకు ప్రపంచములోని ప్రతి దేశము, దాని అధిపతికి సూచనలిచ్చుచున్నారు. వారి ఈ ప్రయత్నములు తుదకు సఫలమగునని మా నమ్మకము. ఎందుకనగా వారీ ఖిలాఫత్ కాలము ఎంతో విప్లవాత్మకమైనది. అనగా ఓ సంతోషహరుడా! నేను నీ వెంట యున్నాను. అను దేవుని శుభవార్త వారికి అండగా యున్నది. వారిట్లనిరి.

"నేడు ప్రపంచములో శాంతి స్థాపన ఒక పెద్ద సమస్యగా మారినది. ప్రతి వైపు భయము, అశాంతి కలదు. మానవ జాతి వినాశనానికి గల ఆయుధములు సాధారణమై పోయినవి. ఒక వ్యక్తి మరో వ్యక్తికి శత్రువుడైపోయెను. ధనిక జాతులు బలహీన జాతులపై దౌర్జన్యమునకు దిగుచున్నవి. ఉగ్రవాదమును అంతమొందించు పేరున ఉగ్రవాదమునకు పాల్పడుచున్నారు. మీడియా కూడ భయ, కంపిత వాతావరణము సృష్టించుటలో తక్కేవేమి చేయలేదు. ఈ పరిస్థితుల నుండి బయట పడుటకు ఒక్కటే మార్గము గలదు. ముస్లిములు తమ కార్యముల ద్వారా ఇస్లాంను అపనిందకు గురి చేయుటను మానుకోవలెను. ఇస్లాం నిజమైన బోధనను వారు ఆచరించవలెను, పరస్పరము ఏకము కావలెను. ఇస్లాం పతాక నీడన చేరుటలో ఇతర జాతులకు కూడ మేలు కలదు. ఎందుకనగా ప్రపంచ శాంతి ఇస్లాంతోనే ముడిపడియున్నది. ..... వాస్తవానికి శాంతికి మరో పేరు ఇస్లాం. అది శాంతి, ఆప్యాయత, మతసామరస్యమును బోధించును. మత స్థాపికులను, ఆరాధనాలయాలను గౌరవించెవలెను, ఇతరుల ధార్మిక భావాలను గౌరవించెవలెనని అది మనకు నేర్పును. అది నీతి, నిజాయితి, పరస్పరము సంధి, ప్రేమానురాగ వాతావరణమును నెలకొల్పుటకు, ఒకరు మరొకరి హక్కులను రక్షించుటను బోధించును. అది ప్రతి మోసము, అశాంతి, కోపము, ద్వేషమును రద్దు చేయును. ఉగ్రవాదము, భయముతో కూడిన ఎటువంటి వాతావరణమును సృష్టించకూడదని సూచించును."

(వార పత్రిక బదర్ ఖాదియాన్ –ప్రత్యేక సందేశము డిశంబర్ 2013)

గౌ॥ శ్రోతలారా! రకా రకాల వ్యక్తుల కొరకు ఒక నిర్ణీత పద్ధతిలో శాంతి లభించనంత వరకు శాంతిని కోరుకున్నను ప్రజలకు స్వచ్ఛమైన శాంతి అందుబాటులోకి రాదు. ఎందుకనగా ప్రపంచ మానవులలో వేలాది భేదములు గలవు. వారి లాభములు వేరు, భావములు వేరు, కోరికలు వేరు, అవసరాలు విభిన్నముగా నున్నవి. మొత్తం ప్రపంచము దేవుడు స్థాపించిన, అతని ఇష్టమైన ధర్మము శాంతిని ప్రసాదించు "ఇస్లాం" ను ఆచరించినప్పుడు ఈ వైరుధ్య విషయములున్నను శాంతి ఏర్పడును. అంతర్జాతీయ స్థాయిలో శాంతి, సంధి, పరస్పరం ప్రేమానురాగము, మానవ జాతి విలువల స్థాపన, మానవుల హక్కుల గౌరవమునకు ఇస్లాం బోధన అన్ని విధాలా సంపూర్ణమైనది, లాభదాయకమైనది, సాటిలేనిది, శాంతికి నమ్మకముగా గలదు. దేవుని పట్ల ఇస్లాం సూచించిన భావన 'అస్సలాం' అనగా శాంతినిచ్చునది. అతని పేరు శాంతి. శాంతిని అలవర్చుకోనిదే ఎవడు దేవుని దృష్టిలో ప్రియుడు కాలేదు. అందుకే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "తన

హస్తము, నాలుకతో ఇతర ముస్లి (శాంతిని ఆశించు పౌరుడు) సురక్షితముగా లేనిదే అతడు ముస్లిం కాజాలడు". (బుఖారి - కితాబుల్ ఈమాన్) మరల ఇట్లనిరి. "ఎవనితో ఇతర మానవులందరు శాంతియుతంగా యుందురో అతడే విశ్వాసి". (ముస్నద్ అహ్మద్ సంపుటి 2 పుట 215 ముద్రణ బేరూత్)

ఒక మతమునకు కేంద్ర బిందువు దైవ ఉనికి అని ఆలోచించవలెనని మానవులందరికి, సర్వ ధర్మ అనుచరులకు ఇస్లాం పిలుపునిచ్చెను. ఒకడు అతన్ని పరమేశ్వరుడు, ప్రభువు అనగా మరొకడు దేవుడు, అనును. మరొకడు వాహెగురు అని పిలుచును. నామములు వేరైనంత మాత్రాన దైవ ఉనికి వేరు వేరు కాదు. మంచి నామములన్ని అతనివే. కనుక ఏ పేరుతోనైనా పిలువవచ్చును. అందరి పాలకుడు ఒక్కడే. అల్లాహ్ సకల లోకాల సంరక్షకుడు, ప్రపంచమంతటిని సంరక్షించునని ఇస్లాం తెలిపెను. అతడు ముస్లిములకే కాదు సర్వ జాతులకు పోషకుడు. దేవుని లక్షణములు, మానవులతో అతని వ్యవహారమును గమనించినచో దేవుడు హిందువులను పోషించినట్లే క్రైస్తవులను, ముస్లిములను, ఇతర జాతులన్నిటిని పోషించుచున్నాడని స్పష్టమగును. ప్రకృతి చట్టము అందరికి ఒకేలా యున్నది. అతని వ్యవహారములో ఎలాంటి భేదము లేదు. తనను దూషించువాడిని కూడ దేవుడు పోషించును. అతని ఉనికిని నిరాకరించే వాడికి కూడ అతడు శుభములు అందించును. తనను నమ్మే వారితో నమ్మని వారితో దేవుడు ఒకేలా వ్యవహరించినట్లే మనము కూడ అమలు వ్యవహిరంచవలెను. ఏ మతమునకు సంబంధించినను ప్రతి మానవున్ని మానవునిగా, దైవ సృష్టిగా భావించుచు అతనితో ఆప్యాయత, సానుభూతితో వ్యవహరించవలెను. హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

అనగా ప్రాణులందరు దేవుని కుటుంబమే. అతని ప్రాణులలోని ఎవడు అతని కుటుంబముతో మంచిగా వ్యవహరించునో అతడే అతిప్రియుడు. అందుకే అహ్మదియ్య సంఘపు నినాదమిట్లు గలదు. "

అనగా "ప్రేమించు అందరిని, ద్వేషించకు ఎవ్వరిని"

అహ్మదియ్య సంఘ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం తమ పుస్తకము 'సిరాజె మునీర్'లోని 28వ పుటలో ఇట్లనిరి.

"మానవులందరికి సహాయము చేయుమనునది మా సిద్ధాంతము. ఒక పొరుగువాడైన హిందువు గృహమును ఆహుతగుచు చూచి అగ్నిని చల్లార్చుటలో అతనికి సహాయము చేయుటకు లేవని వ్యక్తి నా వాడు కాడని నేను నిజముగాచెప్పుచున్నాను. ఒక క్రైస్తవున్ని మరొకడు హతమార్చుచుండగా నా అనుచరులలో ఎవడైనా చూసి అతన్ని విడిపించుటకు సహకరించనిచో అతను నావాడు కాడని నేను చెప్పునదే సబబే. ...... నాకు ఏ జాతితో శత్రుత్వము లేదని నేను నిజముగా చెప్పుచున్నాను. కాని సాధ్యమైనంత వరకు వారి విశ్వాసముల సవరణను ఆశింతును. ఎవడైనా దూషించినచో మేము ఏదేని న్యాయస్థానములో కాక దైవాస్థానములో ఫిర్యాదు చేయుదుము. వాస్తవానికి మానవ జాతి సహాయము మా హక్కు".

గౌ॥ శ్రోతలారా! మనము పరస్పరము ఒకరు మరొకరి మత స్థాపకులు, గురువులను, గౌరవించనంత వరకు అసూయ దూరమై, ఈ సానుభూతి ఉత్తేజము, భావము ఏర్పడదు. దేవుడు తమ తమ కాలములో ప్రపంచ మార్గదర్శనము, సంస్కరణ నిమిత్తం పంపిన ప్రవక్తలందరు నిజమైన దైవ సంస్కర్తలు, మత గురువులని మన విశ్వాసము కానంత వరకు హృదయములలో స్వచ్ఛత, ప్రేమ, అనురాగము ఏర్పడదు. ఒకరి మత స్థాపికున్ని, గురువును మరొకడు అసత్యుడు, మోసగాడని నమ్మినప్పుడు ఆ మతస్తులను ఎలా సచ్ఛీలురని నమ్మును. ఇక్కడి నుండే ద్వేషము, ఈర్ష్య, కోపపు విత్తనము పెరుగుచు అసూయ, శత్రుత్వపు పెద్ద వృక్షమగును. దానిని బాహ్యముగా కోసివేసినను దాని వేర్లు పాతాలము వరకుండును. ఈ అసూయను వేర్లతో సహా పెకిలి వేయుటకు ప్రతి జాతి గురువులను గౌరవించవలెనను గొప్ప నియమమును ఇస్లాం సూచించెను. ఎందుకనగా وَلِكُلِّ قَوْمٍ هَادٍ (అర్రాద్:8) అనగా ప్రతి జాతి వైపు దైవదూత, మార్గదర్శకుడు వచ్చెను. మరల ఇట్లనెను. وَإِنْ مِّنْ أُمَّةٍ إِلَّا خَلَا فِيهَا نَذِيرٌ (అల్ఫాతిర్:25) అనగా ప్రపంచములోని ప్రతి జాతిలో దేవుని ఋషులు, అవతారులు, సందేశహరులు వచ్చియున్నారు. ఈ స్వర్ణమయ సిద్ధాంత ఫలితమేమనగా ఇస్లాం నిజమైన అనుచరుడు ప్రపంచములోని ప్రతి జాతి గురువును, అవతారున్ని గౌరవించుట తన విశ్వాసములోని ఒక భాగముగా భావించును. ఇందుకే అహ్మదీ ముస్లిములమైన మనము హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం అయినను మహాత్మ బుద్ధుడైనను, శ్రీ రామచంద్రుడైనను, శ్రీ కృష్ణుడైనను లేదా హజ్రత్ బాబా గురు నానక్ రహ్మహుల్లాహ్ అయినను అందరిని దైవ పురుషులని సహృదయముతో విశ్వసింతుము. ఒకరిని సంతోషపెట్టుటకు లేదా సన్నిహితము కొరకు కాదు. ఈ నియమమును మేము విశ్వాసలములో భాగముగా భావింతుము. నేటి కాలములో జాతులన్ని ఈ స్వర్ణమయ నియమమును ఆచరించినచో పీడనము, అశాంతి వాతావరణములో తక్షణమే మానవ జాతికి శాంతి, మోక్ష మార్గ దినము గా నిశ్చయముగా గొప్ప విప్లవము ఏర్పడును.

ధార్మికముగా శాంతికి సంబంధించిన మరో ముఖ్య విషయము ఇస్లాం ఇట్లు తెలుపును. ధార్మికులలో గల సంయుక్త విషయములను పరస్పర సంతోష సంబంధములను ఏర్పరచుకొనుటకు పునాదిగా చేసుకొనవలెను. ఇట్లనెను.

అనగా "నీవిట్లనుము. ఓ గ్రంథము పొందిన ప్రజలారా! మీకును మాకును సమానముగా వర్తింపు కట్టుబాటు చేసి కొందుము రమ్ము. మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము."

(ఆలె ఇమ్రాన్:65)

సంపూర్ణ దైవ ఏకత్వమే శాంతికి పునాది. సోదరభావము, సమానతలు దైవ ఏకత్వముతో ఏర్పడును. ఒక్క తండ్రి కుమారులలో విభేదమున్నను సత్య వంశమను విషయములో జగడమాడరు. ఈ నియమము ప్రకారమే ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నజ్రాన్ ప్రాంత క్రైస్తవులను అతిథులుగా తమ పవిత్ర మస్జిద్, మస్జిద్ నబ్వీలో బస చేయించిరి. ప్రార్థన సమయము సమీపించినప్పుడు ఈ మస్జిద్ ఏకదైవారాధన కొరకు నిర్మించబడినది, కనుక మీ పద్ధతి ప్రకారము మీరు ప్రార్థన చేసుకోవచ్చునని వారు అనుమతించిరి. ఈ నియమము ప్రకారమే ప్రపంచములో మేమెక్కడ మస్జిద్ నిర్మించినా మస్జిద్ దైవ గృహము, ఏక దైవారాధన చేయు ప్రతి ఒక్కరి కొరకు దీని తలుపులు తెరిచియున్నవని మేము ప్రకటింతుము. ఈ అభిప్రాయము మేరకే ఇతర ధర్మములలో శాంతి స్థాపనకు బోధనలు గలవు. ఆయా విషయములలో ఎప్పుడు పిలిచినా అహ్మదియ్య సంఘము వారితో సహకరించుటకు సిద్ధముగా నున్నది.

మన ప్రస్తుత ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా శాంతి స్థాపన గురించి పోప్ బేనీ డిక్ట్‌కు వ్రాసిన ఉత్తరములో ఇదే విషయమును తెలిపిరి. "అహ్మదియ్య ముస్లిం సంఘము కేవలం నిజమైన ఇస్లాం బోధనను ఆచరించును. దైవ సంతృప్తి కొరకు మాత్రమే పని చేయును. ఏదేని చర్చి లేదా ప్రార్థనా మందిరమును రక్షించవలసి వచ్చినచో వారు మమ్ములను తమ వెంట పొందెదరు".

(బదర్ ఖియామె అమన్ సంచిక పుట 46)

గౌ॥ శ్రోతలారా! యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా తమ ప్రత్యేక ప్రసంగములో ఇట్లనిరి. "మరో ముఖ్యమైన నియమమును ఇస్లాం బోధించును. ఎవడు కూడ ఏ రీతిలోనైనను గర్వము, అహంభావ భావములను వ్యక్తము కానివ్వకూడదు". సర్వ జాతులు, వంశములు సమానమే, ఎటువంటి తేడాలు లేకుండా అసూయను వీడి సమాన హక్కులు స్థాపించవలెను. ఇంకా స్పష్టముగా ఈ ప్రకటన చేసెను.

అనగా మానవులలో కనిపించుచున్న వివిధ జాతులు, వంశములు మీలో పరస్పరము గుర్తు పట్టుటకే విభజించనైనది. నిస్సందేహముగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరి కంటే ఎక్కువ నిష్ఠాపరుడే అందరి కంటే ఎక్కువ గౌరవనీయుడు.

(అల్‌హుజరాత్:14)

ఇస్లాం స్థాపకులు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"ఓ ప్రజలారా! మీ పోషకుడు ఒక్కడే, మీ తండ్రి కూడ ఒక్కడే యుండెనని గుర్తుంచుకొనుము. అరబ్బులకు అరబ్బేతరులపై, అరబ్బేతరులకు అరబ్బులపై ఎలాంటి



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)



**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ప్రాధాన్యత లేదని మరల గుర్తుంచుకొనుము. తెల్లవారికి నల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. అటులనే నల్లవారికి తెల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. కాని ప్రతి ఒక్కరు తన స్వంత విశిష్టత కలిగి ఇతరులకంటే ముందుకు వెల్లవచ్చును". (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్)

వివిధ వర్గములు, జాతుల మధ్య సంధికి, శాంతి స్థాపనకు ఇది ప్రధాన, స్వర్ణమయ నియమము. దీనికి విరుద్ధముగా నేడు శక్తివంతమైన, బలహీన జాతులు పర్సపరము విడిపోయి యున్నవి. ఉదా॥ ఐక్య రాజ్య సమితిలో కొన్ని దేశముల మధ్య విభేదము సృష్టించనైనది. సెక్యూరిటి కౌన్సిల్‌లో కొన్ని దేశములు శాశ్వత సభ్యత్వము కలిగి యుండగా కొన్ని తాత్కాలిక సభ్యత్వము కలిగి యున్నవి. ఈ విభజన అంతర్గతంగా వ్యాకులత, ఆలోచనా కలతకు కారణమైనది. ఈ విభజనను కొన్ని దేశములు నిరసించుచున్నట్లు మనము తరచు వింటూనే వుంటాము.

యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఈ విషయమును స్పష్టము చేసిరి. ఆధునిక యుగంలో మనమందరము ఒకరు మరొకరిపై ఆధారపడియున్నాము. తుదకు నేడి ప్రపంచశక్తిగా ఎదిగిన యూరప్, అమెరికా కూడ ఏ రకంగాను ఇతరులతో విడిపోయి జీవించలేవు. ఆఫ్రికా దేశములు కూడ ఏ విధంగాను ఇతరులతో విడిపోయి మనుగడ సాగించలేవు. ప్రగతి సాధించలేవు. ఇదే పరిస్థితి ఆసియా లేదా ప్రపంచములోని ప్రతి ప్రాంతమునకు చెందిన దేశములది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆఫ్రీకా, యూరప్, ఆసియా లేదా ఇతర ప్రాంతమునకు చెందిన వారైనను అల్లాహ్ వారందరికి గొప్ప మేధా శక్తులు ప్రసాదించెను. మానవ జాతి సంక్షేమము కొరకు మానవులందరు తమ దైవ ప్రసాదిత శక్తులను ఉపయోగించినచో ప్రపంచము శాంతియుత స్వర్గమగును. కాని అభివృద్ధి చెందిన దేశములు తక్కువ అభివృద్ధి చెందుచున్న దేశములు లేదా వెనుకబడిన దేశములను అణగదొక్కినచో, ఆయా దేశముల మేధాశక్తులకు అభివృద్ధి చెందు అవకాశములు అందించనిచో నిస్సందేహముగా వ్యాకులత ఏర్పడును. ఈ వ్యాకులత ప్రపంచ శాంతి, రక్షణపై విజయం సాధించును.

గౌ॥ శ్రోతలారా! ప్రపంచ శాంతికి మూలమైన న్యాయము, సమానతను నియమములకతీతంగా ఇస్లాం మనకు బోధించును. ఎందుకనగా ద్వేషము, శత్రుత్వములో హద్దులు దాటిన వారితో కూడ న్యాయము, నిజాయితి తో వ్యవహరించుట అనివార్యము. ఇట్లనెను.

అనగా ఒక జాతి పట్ల మీకున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. అది ధర్మమునకు అత్యంత సమీపము. (అల్ మాయిదహ్:9)

కనుక న్యాయమును స్థాపించుటకు ఇస్లాం మనకు నిర్ణయాత్మక మార్గదర్శనము చేసెను. ఎవడైనా మిమ్ములను సత్కార్యము వైపు పిలిచినచో మీరు స్వీకరిచుమని మనకు బోధించెను. ఎవడైనా మిమ్ములను దుష్ట, అసమంజస కార్యము వైపు పిలిచినచో స్వీకరించకుము. ఇస్లాం న్యాయమునకు ఏ ప్రమాణము గలదను ప్రశ్న ఇచట ఉత్పన్నమగును. ఈ విషయము గురించి అల్లాహ్ ఇట్లు నుడివెను.

అనగా ఓ విశ్వాసులారా! మీకు మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటించుము. అల్లాహ్‌కు సాక్షులుగా నుండుము. ఎవ్వరినుద్దేశించి సాక్ష్యమివ్వబడినదో వారు కలవారైనను, లేనివారైనను. వారిరువురి హితోషి అల్లాహ్. (అన్నిసా: 136)

ఈ నియమము ప్రకారము బలమైన దేశములు తమ హక్కుల రక్షణ ప్రయత్నములో నిరుపేద, బలహీన దేశముల హక్కులను కాలరాయకూడదు. బీద దేశములతో అన్యాయముగా కూడ ప్రవర్తించకూడదు. ధనిక, బలమైన దేశములకు నష్టము కల్గించు అవకాశములను అన్వేషించుటకు బీద దేశములు కూడ ప్రయత్నించకూడదు. ఇరు పక్షములు న్యాయముతో వ్యవహరించవలెను.

గౌ॥ శ్రోతలారా! నీతి, నిజాయితి, న్యాయముతో కూడిన ఈ బోధన బోధన వరకే పరిమితము కాదు ఇస్లాం స్థాపకులు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిరి. ఒకసారి మదీనాలో ఒక ముస్లిం, యూదుని మధ్య హజ్రత్ మూసా అలైహిస్సలాం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఎవరు గొప్ప అను విషయములో వివాదము తలెత్తెను. అప్పుడు వారిట్లు ఉపదేశించిరి. ఇటువంటి విషయములలో జగడమాడకుము. జాతీయతలో విభేదము సృష్టించుటకు నాకు మూసా అలైహిస్సలాంపై ఆధిక్యతనివ్వకుము. **(బుఖారి కితాబుత్తఫ్సీర్ - సూరతుల్ ఆరాఫ్)** ఇటులనే మరోసారి ఒక యూదుని భౌతికకాయమును తీసుకపోవుచుండెను. వారు ఆ శవమును చూసి గౌరవార్థం నిలబడిరి. దుఃఖ చిహ్నాములు వారి పవిత్ర ముఖములో కనిపించుచుండెను. హుజూర్! ఇది ఒక యూదుని శవమని అనుచరులలోని ఒకడు ఆశ్చర్యముతో వేడుకొనెను. వారిట్లనిరి. అవును అతడు కూడ మానవుడే. అతనికి కూడ ప్రాణముండెను. ప్రాణము పోయేటప్పుడు తీవ్ర బాధ కలుగును.

మరోసారి ఖురైష్ వంశపు గౌ॥ స్త్రీ ఫాతిమా మఖ్జూమి దొంగతనం ఆరోపణలో బంధించి ప్రవేశపెట్టడెను. గొప్ప వంశమునకు చెందినందున ఆమె చేతులు కోసివేయకుండా మాధ్యస్థము వహించుటకు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్‌హును హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనుచరులు పంపిరి. అల్లాహ్ హద్దులలో నీవు మాధ్యస్థము వహించుటకు వచ్చితివా అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తన అయిష్టతను హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) తో వ్యక్తపరచిరి. అనంతరం అందరి ముందు ప్రసంగించుచు ఇట్లనిరి.

> "ఓ ప్రజలారా! ఒక మంచి వ్యక్తి, ధనికుడు దొంగతనము చేసినప్పుడు క్షమించి, బీదవాడు దొంగతనము చేసినప్పుడు శిక్షించినందున మీ కంటే పూర్వపు జాతులు నాశనమైనవి. దైవ ప్రమాణముగా! (మీరు ఈ ఫాతిమా మఖ్జూమి గురించి మాట్లాడుచున్నారు) ముహమ్మద్ (సల్లం) కూతురు ఫాతిమా దొంగతనము చేసినా నేను ఆమె చేతులు కోసివేయించేవాడిని".


**(బుఖారి కితాబుల్ హుదూద్ బాబ్ కరాహియతు........)**

అద్భుతం! మహా అద్భుతం!! ఎంతటి గొప్ప, ఉన్నత పదములలో వారు ఇస్లాం న్యాయమును సాటిలేని విధముగా స్థాపించిరి. ఈ గొప్ప స్వర్ణమయ సిద్ధాంతమును దేశములన్నియు అవలంభించినచో ప్రస్తుత వ్యాకులత, కలతతో కూడిన పరిస్థితులు మారవచ్చును.

ప్రపంచ జాతుల మధ్య శాంతి స్థాపనకు ఇస్లాం మరో స్వర్ణమయ సిద్ధాంతమును ఇట్లు ప్రవేశపెట్టెను.

لَا تَمُدَّنَّ عَيْنَيْكَ إِلَىٰ مَا مَتَّعْنَا بِهِ أَزْوَاجًا مِّنْهُمْ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ

(అల్‌హిజ్ర్:89) అనగా మేము వారిలోని కొన్ని వర్గములకు ప్రసాదించిన తాత్కాలిక సామాగ్రిని ఆశ్చర్యముతో కళ్ళు విప్పి చూడకుము. వాటి కొరకు దుఃఖించకుము. వాస్తవానికి ఏ జాతి కూడ ఇతర జాతుల ధనము, వసతులను నిరాశ, అత్యాశతో చూడకూడదు. ఏ దేశము కూడ సహాయము మాటున ఇతర దేశ వనరులను అన్యాయముగా ఆక్రమించకూడదు. యంత్ర లేదా ఇతర సహాయము పేరున ధనిక దేశముల ప్రకృతి వనరులు, సంపదను ఆక్రమించుటకు పేద దేశములు ప్రయత్నించకూడదు. పేద, నిరక్షరాస్య జాతులు, ప్రభుత్వములు తమ ప్రకృతి వనరులను ఏ విధముగా వనియోగించవలెనో నేర్చుకోవలెను. ప్రగతి చెందుచున్న దేశములకు సదా జాతులు, ప్రభుత్వములు సహాయము, సేవలందించుటకు ప్రయత్నించవలెను. కాని ఈ సేవ, జాతీయ, రాజకీయ లాభములు స్వలాభములు పొందుటకు చేయకూడదు. గత ఏడెనిమిది దశాబ్దముల నుండి నిరుపేద దేశముల సహాయము కొరకు ఐక్య రాజ్య సమితి అనేక కార్యక్రమములు, సంస్థలను నిర్వహించినది. వారు అభివృద్ధి చెందుచున్న దేశములలో ప్రకృతి వనరులను వెతుకుటకు కృషి చేసిరి. ఈ ప్రయత్నములన్ని జరిగినను అభివృద్ధి చెందుచున్న దేశములలో ఏ ఒక్క దేశము కూడ అభివృద్ధి చెందలేదు. అభివృద్ధి చెందుచున్న దేశములలో పెద్ద ఎత్తున జరుగుచున్న అవినీతి కూడ ఇందుకొక కారణమనుటలో అనుమానం లేదు. అభివృద్ధి చెందిన దేశములు తమ స్వార్థము కొరకు ఇటువంటి ప్రభుత్వముల వెంట కొనసాగుచున్నవని తెలుపుటకు మేము చింతించుచున్నాము. వ్యాపార ఒప్పందములు కూడ ఇటులనే జరుగుచున్నవి. ఫలితముగా సమాజములోని బీద, లేమితనము గల వారిలో నిరాశ, నిస్పృహ పెరుగుచున్నది. ఈ నిరాశ, నిస్పృహయే దేశములలో తిరుగుబాటు, పీడనమునకు దారి తీయును. ఇటువంటి






EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 25 JAN - 2024 Issue No - 04

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వారు తమ నాయకులకు వ్యతిరేకంగానే కాక పశ్చిమ శక్తులకు విరుద్ధముగా కూడ నిలబడిరి. వీరు ఉగ్రవాదమును కోరువారి చేతిలోకి వెళ్ళిపోవుదురు. వీరి నిరాశ నుండి వారు పూర్తిగా లబ్ది పొందిరి. అందుకే నేడు ప్రపంచ శాంతి అదృశ్యమైనది.

గౌ॥ శ్రోతలారా! సదా అన్యాయమే అశాంతికి కారణమగును. ఒక దేశము అన్ని హద్దులను దాటి ఇతర దేశముల వనరులను ఆక్రమించినచో మిగతా దేశములు ఈ దౌర్జన్యమును నిరోధించుటకు చర్యలు చేపట్టవలెను. ఇటువంటి చర్యలు సదా న్యాయముతో చేయవలెను. ఇటువంటి ఆచరణీయ చర్యల గురించి ఇస్లాం మనకిట్లు మార్గదర్శనము చేయును.

అనగా విశ్వాసులలోని రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదుర్చుము. వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు దిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో, అది అల్లాహ్ తీర్పు వైపు తిరిగి వచ్చు వరకు కోట్లాడుము. (అల్‌హుజరాత్:10)

మానవుని సహజ గుణము, ప్రకృతి అనుసారము ఇస్లాం ఇట్లు బోధించును. ఒక జాతి రెండు వర్గములు, రెండు జాతులు లేదా రెండు దేశముల మధ్య పరస్పరము యుద్ధము సంభవించినప్పుడు సంధి కొరకు ఒక పరిష్కార సమితి లేదా సెక్యూరిటి కౌన్సిల్ వుండవలెను. అది నోటి మాటలే కాక క్రూరున్ని నివారించి బాధితునికి సహాయమందించవలెను. ఎవడేని ఈ కౌన్సిల్ నిర్ణయమును నిరాకరించినచో వీటో చేసినచో అతడు తన మొండి తనము వీడునంత వరకు కౌన్సిల్ మిగతా సభ్యులందరు ఏకమై అతనికి వ్యతిరేకముగా పోరాడవలెను. ఇదే సరైన ఇస్లామ్ లీగ్ ఆఫ్ నేషన్స్ ప్రతిరూపము. ఈ సిద్ధాంతమును విస్మరించినందుకే ప్రస్తుత ఐక్య రాజ్య సమితి తన నిర్ణయములను అమలు చేయించుటలో కొన్ని సందర్భాలలో విఫలమగచున్నది. బలమైన దేశములు, జాతులు బలహీన దేశములు, జాతుల హక్కులను కాలరాయుచున్నవి. శాంతి స్థాపనకు ఇస్లాం బోధనలను ఆచరించనంత వరకు ప్రపంచములో స్వయముగా రూపొందించిన ఈ సిద్ధాతంముల ద్వారా శాంతి ఏర్పడదు. ఇస్లాం సిద్ధాంతములను వీడిన ఫలితమే ఇరాక్ వినాశనము, లీబియా రక్తసిక్త విప్లవము, సీరియా రక్తపాత అల్లర్లు, ఈజిప్ట్ ప్రస్తుత సంక్షోభ రూపంలో వెలువడుచున్నది. సరైన సమయంలో ఈ పరిస్థితులను అదుపు చేయనిచో నిశ్చయముగా ఇవి మూడవ ప్రపంచ యుద్ధమునకు సంకేతమగును. ఈ ప్రమాదములను గమనించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఐదవ ఖలీఫా సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి మిస్టర్ బిన్యామీన్ నితిన్‌యాహు, కెనడా ప్రధాన మంత్రి మిస్టర్ స్టీఫెన్ హార్బర్, ఇస్లాం ప్రజా స్వామ్య ఈరాన్ అధ్యక్షుడు గౌ॥ మహ్మూద్ అహ్మద్ నజాదీ, సవూది అరబ్ రాజు మిస్టర్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అజీజ్ అస్సవూద్, అమెరికా అధ్యక్షుడు గౌ॥ బరాక్ ఒబామా పేరున సదుద్దేశముతో ఉత్తరములు వ్రాసి దిగజారుచున్న ప్రస్తుత ప్రపంచ శాంతి స్థితి, అణు శక్తి యుద్ధ భయంకర నీడ నుండి రక్షణ పొందుటకు పరస్పరము సంభాషణల ద్వారా శాంతి, న్యాయ స్థాపనకు కృషి చేయవలెనని హృదయపూర్వకముగా కోరిరి. ఏదో రకంగా ఇటువంటి యుద్ధము మొదలైనచో అది మానవుల ప్రాణాలను కోల్పోవు నిరంతర దృశ్యమగును. వికలాంగులుగా, అంగవైకల్యముతో జన్మించు భావి తరాలు కూడ ఈ యుద్ధముతో బాధపడును. నా దృష్టిలో ఇటువంటి స్థితిలో ప్రపంచ ప్రగతిపై దృష్టి సారించే బదులు ప్రపంచమును వినాశనము నుండి రక్షించుటకు నిశ్చయముగా ప్రయత్నము చేయవలసిన అవసరమున్నదని హుజూర్ తెలిపిరి. అందరి సృష్టికర్త అయిన దేవున్ని మానవ జాతి వెంటనే గుర్తించవలసిన అవసరము గలదు. మానవ జాతి మనుగడకు అతడే మూలము. వాస్తవానికి ఈ ప్రపంచము తనంతట తానే వినాశనము వైపు పయనించుచున్నది. శాంతి స్థాపనలో మనము విఫలమైనను యుద్ధ మేఘాలు కొన్ని చిన్న దేశాల వరకే పరిమితమగునను అపోహను మనము తొలగించుకోవలసిన అవసరమున్నది. యదార్ధమేమనగా ఈ యుద్ధము ఆసియాలోని పేద దేశముల నుండి వెలువడి యూరప్, అమెరికాను కూడ కబలించును. ఈ విషయములో మరింత సమాచారము కొరకు వరల్డ్ క్రైసెస్ ఫాత్‌వే టూ పీస్ ను స్వయముగా చదవవచ్చును. తమ మిత్రులను చదువుటకు తప్పక ప్రోత్సహించుము. హుజూర్ ఈ ప్రసంగములు ప్రపంచ శాంతి పట్ల వారి హృదయకాంక్ష, కోరికలకు దర్పణం. ఎంతో విప్లవాత్మకమైనందున వినిన ప్రతి ఒక్కడు తప్పక ప్రభావితమయ్యెను.

బ్రెసిల్స్ (బెల్జియమ్)లో నిర్వహించిన యూరోపియన్ పార్లమెంట్‌లో ప్రసంగము సందర్భమున వివిధ సభ్యులు తమ అభిప్రాయములను తెలిపిరి. వారిలోని ముగ్గురి అభిప్రాయాలను మాత్రమే నేను వెల్లడింతును.

1. జెనీవా (స్విట్జర్‌ల్యాండ్) ఇంటర్‌ఫెయిత్ అంటర్నేషనల్ ప్రతినిధి ఫీడ్ ఏ ఫ్యామిలి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇట్లనిరి.

“ఈ వ్యక్తి మాంత్రికుడు కాదు కాని అతని పదములు మంత్రముగా ప్రభావము చేయును. నిదానంగా మాట్లాడినా అతని నోట వెలువడిన పదములు అనంత శక్తి, వైభవము, ప్రభావము కలిగినవి. నా జీవితములో ఇంతటి ధైర్యశాలి వ్యక్తి నేనెప్పుడు చూడలేదు. వారి వంటి ముగ్గురు వ్యక్తులు ఈ ప్రపంచమునకు లభించినచో నెలలో కాదు కొద్ది రోజులలోనే ప్రపంచములో శాంతి గురించి విప్లవము ఏర్పడును. ఈ ప్రపంచము శాంతి, సోదరభావమునకు నిలయము కావచ్చును. గతంలో ఇస్లాం గురించి నేను సదభిప్రాయము కలిగి లేకుంటిని. కాని ఇప్పుడు ఇస్లాం గురించి నా అభిప్రాయమును హుజూర్ ప్రసంగము పూర్తిగా మార్చి వేసినది.”

**(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)**

2. 30 కంటే అధిక పుస్తకముల రచయిత మాల్టా ప్రొఫెసం అర్నోల్డ్ కాసోలా ఇట్లనిరి.

“ప్రపంచ శాంతి స్థాపనకు స్పష్టమైన ప్రతిరూపం ఖలీఫా (అయ్యదహుల్లాహు తఆలా) ఉపన్యాసము. వాస్తవానికి అహ్మదియ్య సంఘము ప్రపంచ మానవులందరి కొరకు శాంతి, సామరస్య అన్వేషణలో గలదు. సంభాషణలకు ఒక వేదికను ఏర్పాటు చేయుచున్నది. తదుకు రాజకీయంగా కూడ వారీ సమస్యను గొప్పగా ప్రవేశపెట్టుచున్నారు”.

**(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)**

3. ఫ్రాన్స్ యూనివర్సిటి ప్రొఫెసర్ ఇట్లనిరి.

“హుజూర్ నాయకత్వములో యూరోపియన్ పార్లమెంట్‌లో జరిగిన సమావేశములో పాల్గొనుట నా అదృష్టము. నేనిక్కడ ఒక నిజమైన శాంతి, మానవ హక్కుల గొప్ప నాయకుడు, ధార్మిక స్వాతంత్ర్య మార్గదర్శి ఆధ్వర్యములో నున్నుడుట నాకు గౌరవము, గర్వ కారణమైనది. శాంతి, పరస్పర సంబంధముల గొప్ప నాయకునితో నేను సమావేశమగుట నాకు గర్వ కారణము. “ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని” అను నినాదము అత్యంత శక్తివంతమైనది, శాంతికి మూలము”.

(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)

గౌ॥ శ్రోతలారా! శాంతినిచ్చు ఇస్లాం ఈ బోధనను, అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం సంస్థ అధినేత సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా హృదయపూర్వక ఈ పిలుపును ప్రపంచ జాతులు తిరస్కరించి, విస్మరించినచో ఫలితముగా వారికి మరెక్కడ శాంతి లభించదు. భయంకర, అతి వినాశనమును తప్పక ఎదుర్కోవలసి వచ్చును. అహ్మదియ్య సంస్థ స్థాపకులు, శాంతి సుపుత్రుడు హజ్రత్ మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ప్రపంచమును ఇట్లు హెచరించిరి.

అనగా సత్యముతో నా వైపు రమ్ము. నలు వైపుల మృగములున్నవి. నేనే రక్షణ నిలయమును.

మరల ఇట్లనిరి.“ఓ యూరప్ నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ఆసియా నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ దీవులలో నివసించువారు! ఏ కల్పిత దేవుడు మిమ్ములను రక్షించలేడు. నగరములను నేలమట్టమగుచు చూచున్నాను. జనావాసములను నిర్మానుష్యమగు చున్నట్లు పొందుచున్నాను. ఆ ఏకైక దేవుడు ఒక కాలము వరకు మౌనము పాటించెను. నీచమైన పనులు అతని కనుల ముందు చేయబడినవి. కానిప్పుడు అతడు ప్రకోపముతో తన ముఖమును చూపును. ఆ సమయము దూరము లేదని విను వాడు వినుము. దైవ శాంతి నీడన అందరిని ఏకము చేయుటకు నేను కృషి చేసితిని. కాని దైవ నిర్ణయ ప్రతులు కూడ పూర్తి కావలసియుండెను. నేను నిజముగా చెప్పుచున్నాను. ఈ దేశ సంక్షోభము సమీపించుచున్నది. నూహ్ కాలము మీ కనుల ముందుకు వచ్చును. లూత్ భూభాగ సంఘటనను మీ కనులు స్వయముగా తిలకించును. దేవుడు ప్రకోపమును నిదానముగా చూపును. కనుక క్షమీంచబడుటకు మీరు పశ్చత్తాపపడుము.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz